ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 16, ఫిబ్రవరి 2024 16 పేజీలు

## రామాలయంలో వెండి బిస్కెట్ మాయం?



2వ పేజీలో...

**భద్రాచలం, ప్రభాత వార్త :** భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో వెండి బిస్కెట్ మాయమైందన్న ప్రచారం హెూరెత్తింది. భద్రాచలం రాములోరి ఆస్తులకు సంబంధించి సాధారణ తనిఖీలు గురువారం జరిగాయి. ఇప్పటికే బంగారు ఆభరణాలకు సంబంధించిన రికార్డుల పరిశీలన పూర్తి కాగా, వెండి వస్తువులకు సంబంధించిన రికార్డుల తనిఖీలు చివరి దశకు చేరుకున్నట్లు తెలిసింది. దేవాదాయ ధర్మదాయ శాఖ జ్యువలరీ

2 లో..



# నేడు దేశవ్యాప్త.. బంద్

- వాహనాల రాకపోకలు నిలిపివేత
- రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు
- నేడు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు
- పరీక్ష సమయానికి గంట ముందు చేరుకునేలా జాగ్రత్తలు తీసుకోవడం ఉత్తమం

**ఖమ్మం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** నేడు దేశ వ్యాప్త బంద్‌కు సంయుక్త కిసాన్ మోర్చా పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు పలు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు మద్ధతునిచ్చాయి. నేడు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనుంది. భారత్ బంద్‌తో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు దేశవ్యాప్తంగా ప్రధాన రహదారులపై రైతులు భారీగా 'చక్కా జామ్' లలో పాల్గొంటారు.

సింగరేణి సంస్థలో కూడా నాలుగు జాతీయ కార్మిక సంఘాలు ఇతర విప్లవ ట్రేడ్ యూనియన్లు సమ్మె నోటీసులు ఇచ్చాయి. సమ్మె చేయాలని దేశ వ్యాప్తంగా ఇచ్చిన ఐదు కార్మిక సంఘాలలో బిఎంఎస్ మినహా, మిగతా కార్మిక సంఘాలన్ని సమ్మెకు సన్నద్ధమైనట్లు మొదలు ప్రకటించినప్పటికీ తీరా సమయానికి కేవలం సిఐటియు, హెచ్ఎంఎస్ రెండు కార్మిక సంఘాలు మాత్రమే సమ్మెకు సన్నద్ధమవుతున్నాయి.

2 లో..



# సత్తుపల్లిలో పోడు.. పోరు

## గిరిజనులు, అటవీశాఖ అధికారుల మధ్య ఘర్షణ

## చంద్రాయపాలెంలో ఉద్రిక్తత

**సత్తుపల్లి,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** పోడు భూముల విషయంలో గిరిజనులు, అటవీశాఖ అధికారుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ ఘటన సత్తుపల్లి మండలం, బుగ్గపాడు పంచాయతీ పరిధిలోని చంద్రాయిపాలెం ముత్యాలమ్మ గుడి సమీపంలో గురువారం చోటుచేసుకుంది. ప్రభుత్వం గిరిజనులకు పోడు భూములపై హక్కులు కల్పిస్తుందని తమకు పోడు భూములు స్వాధీనం చేయాలని ఆదివాసీ గిరిజనులు గత కొంత కాలంగా డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చంద్రాయిపాలెం ముత్యాలమ్మ గుడి సమీపంలో పోడు పేరుతో గురువారం చెట్లు నరుకుతున్న గిరిజనుల కు, ఫారెస్టు అధికారులకు మధ్య జరిగిన ఘర్షణతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## మాట నిలబెట్టుకున్న.. గులాబీ బాస్

- -రాజ్యసభకు నామినేషన్ వేసిన వద్దిరాజు
- -రెండవసారి పెద్దల సభకు వెళ్లనున్న గ్రానైట్ అధిపతి

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఆనాడు అన్న మాట ప్రకారం రెండవసారి కూడా వద్దిరాజును రాజ్యసభకు పంపనున్నారు. గురువారం ఆయన రాజ్యసభకు నామినేషన్ వేశారు.. తాను తిరిగి రెండవసారి రాజ్యసభలో అడుగు పెట్టాలనే వద్దిరాజు కోరిక నెరవేరింది... మొదట రాజ్యసభ సభ్యునిగా అవకాశం ఇచ్చినప్పుడు ఆయన పదవీకాలం



2వ పేజీలో...

## నామినేషన్ వేసిన.. రేణుకా చౌదరి

- రేణుక ఇంటి వద్ద నేతల సందడి
- ఖమ్మం జిల్లాకు పదవుల పంట

మాజీ కేంద్ర మంత్రి గారపాటి రేణుక చౌదరి గురువారం రాజ్యసభకు నామినేషన్ వేశారు. రేణుక చౌదరికి రాజ్యసభ సీటు దక్కడంతో పాటు ఖమ్మం జిల్లాకు చెందిన వద్దిరాజు రవిచంద్రకు బీఆర్ఎస్ పార్టీ తరపున రాజ్యసభకు వెళ్లే అవకాశం మరొకసారి లభించింది. దీంతో ఖమ్మం జిల్లాకు ఇటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులుతో పాటుగా అదే పార్టీ



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

# నేడు దేశవ్యాప్త బంద్

**(మొదటి పేజీ తరువాయి..)**

**భారత్ బంద్ డిమాండ్లు ఏమిటి?**

రైతులు ప్రధానంగా ఈ కింది డిమాండ్లతో భారత్ బంద్ కు పిలుపునిచ్చారు. "రైతులకు పింఛన్లు అందించాలి. పంటలకు సరైన కనీస మద్దతు ధర ప్రకటించాలి. పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి. కార్మిక చట్టాల సవరణలను ఉపసంహరించుకోవాలి" అనే ప్రధాన డిమాండ్లతో రైతులు ప్రస్తుతం ఉద్యమ బాట పట్టారు. వీటితో పాటు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించవద్దని, శ్రామిక శక్తిని కాంట్రాక్ట్ చేయవద్దని, ఉపాధికి హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**భారత్ బంద్ ప్రభావం**

గ్రామీణ భారత్ బంద్ కారణంగా గ్రామాల్లో ఆటోలు బంద్ బాట పట్టారు. రవాణా, వ్యవసాయ కార్యకలాపాలు, ఉపాధి హామీ గ్రామీణ పనులు, ప్రైవేట్ కార్యాలయాలు, గ్రామాల్లోని దుకాణాలు, గ్రామీణ పారిశ్రామిక, సేవా రంగ సంస్థలు ఫిబ్రవరి 16న మూతపడనున్నాయి.

" ఫిబ్రవరి 16న అన్ని వ్యవసాయ కార్యకలాపాలు, ఉపాధిహామీ, గ్రామీణ పనులను నిలిపివేయాలని రైతు సంఘాలు పిలుపునిస్తున్నాయి. ఆ రోజు ఏ రైతు, వ్యవసాయ కార్మికుడు లేదా గ్రామీణ కార్మికుడు పని చేయరు" అని ఎస్కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యుడు డాక్టర్ దర్శన్ పాల్ తెలిపారు. అంబులెన్స్ లు, వార్తాపత్రికల పంపిణీ, వివాహం, మెడికల్ షాపులు, బోర్డు పరీక్షలకు వెళ్లే విద్యార్థులు వంటి అత్యవసర సేవలను సమ్మె సమయంలో నిలిపివేయబోమని స్పష్టం చేశారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బంద్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కమ్యూనిస్టులు, కార్మిక సంఘాలు, విద్యార్థి యువజన సంఘాలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఉదయం నుండి బంద్ ప్రభావం ఉంటుంది. నేడు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ కళాశాలల యాజమాన్యం అప్రమత్తమై తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను పరీక్ష సమయానికి కంటే ముందుగానే విద్యార్థులు పరీక్ష హాల్లోకి చేరుకునే విధంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆటోలు, బస్సులు ఇతర వాహనాల రాకపోకలు కు ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# సత్తుపల్లిలో పోడు పోరు

**(మొదటి పేజీ తరువాయి..)**

బుగ్గపాడు నుండి అన్నపురెడ్డిపల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ముత్యాలమ్మ గుడి ప్రదేశంలో 361 సర్వే నెంబర్లో సుమారు 19 ఎకరాల విస్తీర్ణంగల భూమిలో చంద్రాయిపాలెం, బుగ్గపాడు, నాగుపల్లి, తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు పెద్ద సంఖ్యలో కోట కత్తులు, గొడ్డళ్లతో చెట్లు నరకడానికి ప్రదేశం వద్దకు చేరుకోవడం జరిగింది. ప్రదేశంలో గిరిజనులు చెట్లు నరుకుతున్న సమాచారం తెలుసుకొని సత్తుపల్లి రేంజ్ ఆఫీసర్ స్నేహలత ఆధ్వర్యంలో డిఆర్ఓ షేక్ నాసూర్‌బి, సెక్షన్ అధికారులు మంగారావు, కృష్ణమూర్తి, నర్సింహ, ఫారెస్టు సిబ్బంది, గిరిజనులు రిజర్వ్ ఫారెస్టులో మొక్కలు నరుకుతున్న ప్రదేశం వద్దకు వెళ్లి గిరిజనులతో మాట్లాడటం జరిగింది. గిరిజనులకు ఫారెస్టు అధికారులు అడ్డు రావడంతో గిరిజనులకు, ఫారెస్టు అధికారుల మధ్య మాటల యుద్ధం మొదలై ఘర్షణ వాతావరణం నెలకొంది. ప్రభుత్వ భూమిగా ఉన్న 361 సర్వే నంబర్‌ను గిరిజనులకు పంచాలని గత కొంత కాలంగా రెవెన్యూశాఖకు దరఖాస్తులు పెట్టుకుంటూ వస్తున్నామని, ఇది ప్రభుత్వ భూమే తప్ప ఫారెస్టు భూమి కాదని గిరిజనులు వాదించారు. ఫారెస్టు రికార్డుల ప్రకారం 350 కంపార్ట్‌మెంట్ కింద మా రికార్డులు చెబుతున్నాయని, ఇది ప్రభుత్వ భూమి కాదని రేంజర్ గిరిజనులకు సర్ది చెప్పారు. ప్రభుత్వ భూమి కాదని అటవీశాఖ అధికారులు , ప్రభుత్వ భూమి అని గిరిజనులు ఒకరిపై ఒకరు వాదోపవాదాలు మధ్య ఆ ప్రాంతమంతా ఘర్షణ వాతావరణం నెలకొని ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆదివాసీల తరుపున మద్దిశెట్టి సామ్యూల్ ఈ భూమి 361 సర్వే నెంబర్లో ఉందని, ఇది ఈ భూమి కోసం గిరిజనులకు పంచాలని గత కొంత కాలంగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా హైకోర్టులో కూడా పిటిషన్ వేయడం జరిగిందని, ఫారెస్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రిజర్వ్‌ఫారెస్టు కింద ఉన్న ఈ భూమిని మా రికార్డుల ప్రకారంగా రిజర్వ్ ఫారెస్టుగా చూయిస్తున్నాయని మీ అనుమానాల ప్రకారంగా ఆర్డీవో మరియు తహసీల్దార్ల దృష్టికి తీసుకెళ్లి జాయింట్ సర్వే చేయిస్తామని సర్వేలో ఫారెస్టు భూమి కాదని తేలితే తాము వదిలేస్తామని రేంజర్ అన్నారు. సర్వే చేసేంత వరకు గిరిజనులు ఓపిక పట్టాలని సర్ది చెప్పారు. అప్పటి వరకు ఈ ప్రదేశం వద్దకు వచ్చి చెట్లు నరకడం వంటి చర్యలకు పాల్పడవద్దని రేంజర్ స్నేహలత గిరిజనులకు సర్దిచెప్పడంతో గిరిజనులు వెనక్కి తగ్గారు.

# రామాలయంలో వెండి బిస్కెట్ మాయం...?

**(మొదటి పేజీ తరువాయి..)**

వెరిఫికేషన్ ఆఫీసర్ అంజని ఈ రికార్డులు తనిఖీలు చేశారు. ఆరు కేజీల వెండి ఇటుక రికార్డుల్లో ఉండగా, అది ప్రత్యక్షంగా కనిపించినట్లు ప్రచారంలో ఉంది. ఈ వస్తువు పూర్వం ఎప్పుడో దాతలు దేవస్థానంకు అందజేసినట్లు సమాచారం. దీని విలువ సుమారు 6 లక్షల పైగా ఉంటుందని తెలిసింది. రిజిస్టర్ లో వస్తువు పేరు నమోదు కావడం, ప్రత్యక్షంగా వస్తువు దర్శనం కాకపోవడం ఘటనపై వెలువడిన ఈ సమాచారం నిజమా...? కాదా అన్నది తేలాల్సి ఉంది. వెరిఫికేషన్ అధికారిని రిజిస్టర్లు, వస్తువులను పరిశీలిస్తున్న మాట వాస్తవమేనని, అది చివరి దశకు చేరుకుందని పూర్తి నివేదిక పొందుపరచాల్సి ఉందని రామాలయం కార్యనిర్వాహణాధికారి రమాదేవి 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఇంకా విచారణ పూర్తికావాల్సి ఉందన్నారు. గత ఈవోలు ఇంకా తనకు జువెలరీ వస్తువుల చార్జ్ అప్ప చెప్పలేదని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా గతంలో కూడా రామాలయంలో సీతమ్మ వారి నగలు చోరీకి గురయ్యాయని, ఆ తర్వాత ఆభరణాలు దొరికాయని తదితర నాటకీయ పరిణామాలు గత 8 ఏళ్ల క్రితం చోటు చేసుకున్న విషయం విధితమే. అయితే ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వెండి వస్తువు మాయం ఘటనలో వాస్తవాలు బయటకు రావాల్సి ఉంది

## రైతులకు మద్దతు ధర కల్పిస్తామని ప్రకటించడం పట్ల హర్షం

**కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు స్వామినాథన్ సిఫారసులు అమలుచేసి, రైతులకు మద్దతు ధర కల్పిస్తామని ప్రకటించడం పట్ల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కిసాన్ అధ్యక్షుడు ఎస్.అన్వేష్‌రెడ్డి పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశాల మేరకు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో గురువారం కల్లూరు మండల పరిధిలోని పేరువంచ, ముగ్గు వెంకటాపురం గ్రామాల్లో రైతులకు స్వీట్లు పంచిపెట్టి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గోసు వెంకట కృష్ణ, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు ముత్యాల కిరణ్‌రెడ్డి, కిసాన్ గ్రామ అధ్యక్షులు యలమరెడ్డి వెంకట్రామిరెడ్డి, సయ్యద్ బాజి, గ్రామరైతులు మెరుగు బాబురావు, నడికొప్పు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టిసి అద్దె బస్సు డ్రైవర్ మృతి

**కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

గుండెపోటుతో ఆర్టిసి అద్దె బస్సు డ్రైవర్ మృతిచెందిన సంఘటన కల్లూరులో గురువారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం... సత్తుపల్లి నుండి ఖమ్మం వెళ్తున్న ఆర్టిసి బస్సు డ్రైవర్ కాకాని శ్రీనివాసరావు (45) డ్రైవింగ్ చేస్తున్న సమయంలో గుండె నొప్పి వస్తుందని కల్లూరు పాత బస్టాండ్ వద్ద బస్సు ఆపి నడుచుకుంటూ ఆసుపత్రిలోకి వెళ్లి వైద్యులు చూస్తుండగానే మృతిచెందినట్లు వారు తెలిపారు. మృతుడిది వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామం. ఇతనికి భార్య, ఒక కుమార్తె ఉన్నారు. శ్రీనివాసరావు హఠాన్మరణంతో షాక్‌కు గురైన అతని భార్య అతనిపై పడి వెక్కి వెక్కి ఏడ్చి విలపిస్తున్న తీరు అక్కడున్న వారిని కంట తడిపెట్టించింది. కుటుంబ సభ్యుల రోధనలు ఆసుపత్రిలో మిన్నంటాయి.

## క్రికెట్ విజేతలకు బహుమతులు

**వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**

వైరా స్థానిక బిసి కాలనీ గ్రౌండ్ నందు గత 15 రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. ఈ టోర్నమెంట్ ప్రధాన స్పాన్సర్ ఐలూరు జగన్మోహన్‌రెడ్డి, జనతా గ్యారేజ్ సోమవరం, శ్రీరామ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ సర్వీస్‌పాయింట్, నాగసాయి కిరాణం వారు విజేతలకు బహుమతులు అందించినట్లు టోర్నమెంట్ కన్వీనర్ మద్దెల సెల్వరాజ్ తెలిపారు. ప్రథమ బహుమతి ఆర్‌సిఎం చర్చి వైరా జట్టు, ద్వితీయ బహుమతి లింగన్నపేట పాపా జట్టు, తృతీయ బహుమతి ఆల్‌ఆర్‌వన్‌ప్యామిలీ జట్టు, చతుర్ధ బహుమతి ఎస్సీ కాలనీ శాంతినగర్ జట్టు గెలుచుకున్నాయి. జేఎంజే యూత్ సభ్యులు భరత్ రమేష్, మధు, సురేష్, బుజ్జి, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న గులాబీ బాస్..

**(మొదటి పేజీ తరువాయి..)**

రెండు సంవత్సరాలు మాత్రమే.. నిబద్ధత, నమ్మకంగా పనిచేసే తత్వం, మళ్లీ ఆయనను అందలం ఎక్కించింది... సభ్యునిగా అవకాశం ఇచ్చిన ప్పుడు ఆయన పదవీకాలం రెండు సంవత్సరాలు మాత్రమే.. నిబద్ధత, నమ్మకంగా పనిచేసే తత్వం, మళ్లీ ఆయనను అందలం ఎక్కించింది.

రవిచంద్ర నామినేషన్ సందర్భంగా ఆయనకు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, కడియం శ్రీహరి, జలవనరుల శాఖ మాజీ అధ్యక్షులు ప్రకాష్, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్‌రావ్ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా ఖమ్మం ఎంపీ బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్రకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రెండవసారి రాజ్యసభలో అడుగు పెడుతున్న ఆయన ప్రజా సమస్యలు, తెలంగాణ వాణిని బలంగా వినిపించాలని ఆకాంక్షించారు. గాయత్రి గ్రానైట్ పరిశ్రమల అధినేత వద్దిరాజు రవిచంద్రకు మొదటగా కేసీఆర్ రాజ్యసభకు పంపినప్పుడు ఆయన పదవీకాలం కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే. అయితే రాజ్యసభ సీటు కేటాయించేటప్పుడు కేసీఆర్ స్వయంగా రవిచంద్రతో మాట్లాడుతూ.. నువ్వు రెండేళ్లే పదవిలో ఉంటావని అనుకోకు, నీ పదవీకాలం 8 సంవత్సరాలు అని చెప్పినట్టు వద్దిరాజు రవిచంద్ర స్వయంగా అప్పట్లోనే మీడియా మిత్రులకు చెప్పారు. మొదటి రాజ్యసభ పదవీకాలం 2 సంవత్సరాలు కాగా, ఇప్పుడు తాజాగా వచ్చే పదవి 6 సంవత్సరాలు ఉంటుంది. అంటే మొత్తం 8 సంవత్సరాలు రాజ్యసభ సభ్యునిగా కొనసాగే అవకాశాన్ని బీఆర్ఎస్ అధినేత తనకు కల్పించారు.

**-నమ్మకమైన నాయకుడిగా రవిచంద్ర**

బీఆర్ఎస్ పార్టీకి, ఆ పార్టీ అధినేతకు రవిచంద్ర నమ్మకమైన బీసీ నేతగా పేరు తెచ్చుకున్నారు. అతని నిరాడంబరత, పార్టీ పట్ల విధేయత ఆ పార్టీ ప్రస్తుత మారిన పరిస్థితుల్లో అనేక ఒడ్డుదులకు గురి అవుతున్నప్పటికీ, రాజ్యసభకు అత్యంత పోటీ ఉన్నప్పటికీ, అతనికి పట్టం కట్టేలా చేశాయని చెప్పవచ్చు.

**-నేను ఎక్కడ పుట్టిన నాది ఖమ్మం**

రవిచంద్ర ప్రస్తుత మహబూబాద్ జిల్లాలోని ఇనుగుర్తి గ్రామంలో వద్దిరాజు నారాయణ, వెంకట నరసమ్మ దంపతులకు 1964 మార్చి 22న జన్మించారు. అయితే ఆయనకు ఖమ్మంలో ఉండటమే ఇష్టం. తనది ఖమ్మం జిల్లానే అని ఆయన అంటారు. రవిచంద్ర డిగ్రీ వరకు చదువుకున్నారు. కుటుంబ సభ్యులు.. భార్య వద్దిరాజు విజయలక్ష్మీ, కుమారుడు వద్దిరాజు నిఖిల్ సాయి చంద్ర, కోడలు అనిలా, కుమార్తె గంగుల గంగాభవాని, అల్లుడు సందీప్.. రెండవ సారి రాజ్యసభలో అడుగుపెడుతున్న సందర్భంగా బీసీ కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఉన్న ఆయనకు జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి, బీసీ సంఘాల నేతలు, పార్టీ నాయకులు, ఆయన అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# నామినేషన్ వేసిన రేణుక చౌదరి

నుంచి ఒక రాజ్యసభ ఎంపీ, బీఆర్ఎస్ నుంచి ఇప్పటికే ఉన్న ఎంపీ నామ నాగేశ్వరరావుతో పాటు రాజ్యసభ ఎంపీగా రానున్న రవిచంద్ర, ఈ పదవులన్నీ ఖమ్మం జిల్లాకి దక్కడం ఒక విధంగా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఆయా ఎంపీలు, మంత్రులు, వారికి సంబంధించిన నిధులు పెద్ద ఎత్తున తీసుకొచ్చి, ఈ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పుష్కలంగా అవకాశాలు ఏర్పడ్డాయని కొందరు పేర్కొంటున్నారు. రేణుక చౌదరి నామినేషన్ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ దీపా దాస్ మున్షి, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, రేణుకా చౌదరి భర్త శ్రీధర్ చౌదరి, వైరా, సత్తుపల్లి శాసనసభ్యులు రామదాసు నాయక్, డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ తదితరులు ఉన్నారు. ఆమె దాదాపు రాజ్యసభకు ఐదోసారి వెళ్ళనున్నారు. సుదీర్ఘకాలం రాజ్యసభ సభ్యురాలుగా, రెండు పర్యాయాలు ఖమ్మం పార్లమెంటు సభ్యురాలుగా, రెండు పర్యాయాలు కేంద్ర మంత్రిగా, వివిధ ప్రతిష్టాత్మక సంస్థలకు అధ్యక్షురాలుగా, సభ్యురాలుగా పనిచేసిన అనుభవం రేణుక చౌదరికి ఉంది. సుదీర్ఘకాలం తర్వాత మళ్లీ రాజ్యసభకు ఆమె వెళుతుండడంతో ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో హర్షం వ్యక్తం అవుతోంది.

**-రేణుక నివాసంలో నేతల సందడి**

రేణుక చౌదరి రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖయం కావడంతో ఆమె ఇంటి వద్ద నేతల సందడి మొదలైంది. ఖమ్మం జిల్లా నుంచి ఆమె అభిమానులు కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాదు వెళ్లి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుతో పాటుగా పలువురు నాయకులు ఆమెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ముమ్మరంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

భద్రాచలం, ప్రభాతవార్త :

15 ఫిబ్రవరి 2025 తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని భద్రాచలంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంగా ముమ్మరంగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి, జైలు సూపరింటెండెంట్ కే.ఉపేంద్ర, ఏటీవో విష్ణురావు, సబ్ ట్రెజరీ పీ.సుభద్ర, జూనియర్ లెక్చరర్స్ కుర్షిద అహ్మద్, రెవెన్యూ డిపార్టుమెంట్ అధికారులకు, ఫారెస్టు శాఖ అధికారులకు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం



ప్రొఫెసర్లకు వివిధ డిపార్టుమెంట్‌లోని గెజిటెడ్ అధికారులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారులకు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డా.విజయ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు బానోతు దస్రు, కోశాధికారి కస్తాల వెంకటేశ్వర్‌రావు, పోచలరావు, కుర్షిదా అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో విటమిన్‌ఏ పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని బుడ్డగూడెం, సోంపల్లి గ్రామాలలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గురువారం విటమిన్ ఏ లిక్విడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు బేబి, గోపోజి దేవమణి, ఏఎన్ఎం లక్ష్మీలు మాట్లాడుతూ .. చిన్నారులకు రేచీకటి రాకుండా ప్రభుత్వం ఈ లిక్విడ్‌ను సరఫరా చేయడంలో వాటిని చిన్నారులకు వేయడం జరుగుతుందని వారు తెలిపారు. చిన్నతనంలో వీటిని వేయడం వల్ల రేచీకటి దూరమవుతుందని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, ఆశావర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ జయంతి

**- స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించడం హర్షనీయం**

**-టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్‌నాయక్,**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 :

మణుగూరు మండల శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయం వద్ద శివ ఫంక్షన్ హాల్ నందు టీఎస్‌టీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు భూక్యా శంకర్‌నాయక్, మణుగూరు ఎంపీఈఓ వీరాస్వామిలు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం సేవాలాల్ జన్మదినం సందర్భంగా బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయులకు స్పెషల్ క్యాజువల్ లీవ్ ప్రకటించడం హర్షనీయమని అన్నారు. అందుగాను ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ప్రత్యేక హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల టీటీఎఫ్ అధ్యక్షులు బర్మావత్ రాము,మాలోతు నాగేశ్వరరావు, వాంకుడోత్ శ్రీనివాసరావు, బానోత్ మధుకార్, భూక్యా భాస్కర్, ఇస్లావత్ బాలాజీ, జరుపుల రవికుమార్, మాలోతు సుధాకర్, వీరన్న, మోహన్ రాజేష్, పన్నాలాల్, లచ్చు తదితరులు పాల్గొన్నారు.




# తహసీల్దార్‌ను కలిసిన జర్నలిస్టులు

పినపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



మండలంలో తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తోట సూర్యనారాయణని జర్నలిస్టు మిత్రులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు సమస్యలు తహసీల్దార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. సీనియర్ జర్నలిస్టు తోట గంగాధర్, కొత్త దామోదర్ గౌడ్, కీసర సుధాకర్ రెడ్డి, కట్టా శ్రీనివాసరావు, శ్రీరాం బృహస్పతి, నిట్ట వెంకటేశ్వర్లు, కొంపెల్లి సతీష్ పాల్గొన్నారు.

# ముత్తారెడ్డి దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

సత్తుపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బి. గంగారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు మందపాటి వెంకటరెడ్డి తండ్రి మందపాటి ముత్తారెడ్డి ఇటీవల మృతి చెందారు. నారాయణపురం గ్రామంలోని గురువారం ఆయన స్వగృహమందు దశదిన కార్యక్రమాలు నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యక్రమానికి హాజరై ముత్తారెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి సండ్ర నివాళ్లు అర్పించారు. అనంతరం సొసైటీచైర్మన్ వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు గ్రంథాలయ మాజీ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, జెడ్పీటిసి కె. రామారావు, ఎంపిటిసి తుమ్మూరు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బి. రంగారెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు గండ్ర సోమిరెడ్డి, వేముల మధు, పర్వతనేని వేణు, దొడ్డా వెంకట కృష్ణారెడ్డి, చెన్న కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

మండలంలోని మందలపల్లి గ్రామానికి చెందిన కొండ్రు ముచ్చు నాగరాజు, గంగోత్రి దంపతుల కుమార్తె సుభిక్షిత అన్న ప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆశీర్వదించారు. ఆయన జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఎంపిటిసి అజయ్, బుడె, ధార యుగేంధర్ , అబ్దుల్ జిన్న ఉన్నారు.

# బంధ్‌ను జయప్రదం చేయండి

దమ్మపేట ఏజెన్సీ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:

నేడు జరగనున్న దేశ వ్యాప్త బంధ్‌ను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం దమ్మపేట గ్రామంలోని వ్యాపారస్థులను అఖిలపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కార్మిక సంఘాలతో పాటు విద్యా సంఘాలు, వ్యాపార, వాణిజ్య తదితర సంఘాలు కేంద్రంలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బంధ్‌ను చేపట్టడం జరుగుతుందని ఈ బంధ్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# నేరాలు-దారుణాలు

## ఖమ్మం 1టౌన్ సీఐకు జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘ సత్కారం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండి.హకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.పంతులు, ముఖ్య సలహాదారుడు బాబు రావు గురువారం ఖమ్మం 1 టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్‌కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గంధవు వరలక్ష్మి ఆటోలో వైరా వస్తుండగా ప్రక్క నుండి వెళుతున్న లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలైన వరలక్ష్మి అక్కడికక్కడే మృతి చెందగా, మిగిలిన ప్రయాణీకులకు గాయాలు కావడంతో 108 ద్వారా ఆసుపత్రికి తరలించారు. వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరగనున్న దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష పార్టీలు భారత్‌బంద్‌కు పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను భద్రాచలం పట్టణంలో జయప్రదం చేయాలని వ్యాపార వర్గాలు, సంస్థలు, థియేటర్లు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు సంపూర్ణంగా మద్దతు తెలియజేయాలని కాంగ్రెస్, సీపీయం, సీపీఐ, (సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంద పార్టీలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సినిమా థియేటర్ యజమానులకు భారత్‌బంద్ నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బీ.నర్సారెడ్డి, బీ.వెంకటరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఎస్కే అజీం, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో బాలాజీ మంజులే ఐపీఎస్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గురువారం బాలాజీ మంజులే ఐపీఎస్ దర్శించుకున్నారు. ముందుగా దేవస్థానం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింజేశారు. అనంతరం శ్రీస్వామి వారి దేవస్థానం ఆవరణంలో గల శ్రీలక్ష్మీతాయరమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేయగా అధికారులు ప్రసాదాన్ని అందజేశారు.




# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఔదార్యం ఇది ..!

**-తండ్రి బాటలో తనయులు**

**-ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనేక సౌకర్యాలు కల్పన**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల అధినేత దివంగత మాగంటి సూర్యం కుమారులు వారి తండ్రి మాదిరిగానే తమ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ తమ ఔదార్యాన్ని చాటుకుంటున్నారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జువాలజీ ల్యాబ్, కళాశాల కార్యాలయం నందు రూ.1.5లక్షల వ్యయంతో పీవోపీ సీలింగ్ ఏర్పాటు చేశారు. కళాశాల తరగతి గదుల్లో ప్రతి ఏటా కావాల్సిన విద్యుత్ ట్యూబ్‌లైట్ 30 ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా కళాశాల ప్రధాన గేటుకు ప్రతి సంవత్సరం పెయింటింగ్ వేపించి



సహకరిస్తున్నారు. ఆర్వో ప్లాంట్‌ను కూడా సొంత నిధులను వెచ్చించి పిల్లల త్రాగునీటి ఇక్కట్లను తొలగించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా భద్రాలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీ.హెచ్.కృష్ణవేణి మాట్లాడుతూ .. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల చైర్మన్‌గా ఉన్న దివంగత సూర్యం కుమారులు .. వారి తండ్రికి మాదిరిగానే తమ కళాశాలలోని పిల్లల సౌకర్యార్థం ఎంతగానో సహకరిస్తున్నారని అన్నారు. గురువారం లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్‌లు, ప్రిన్సిపాల్ మాగంటి రమేష్‌బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు ఖుర్షీద్ అహ్మద్, వరరాజు, లైబ్రేరియన్ పోచాలరావు, లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కళాశాల మ్యాథ్స్ అధ్యాపకులు బషీర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్‌నాయకులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణ సీఐగా బాధ్యతలు చేపట్టిన రాయల వెంకటేశ్వర్లును గురువారం పట్టణ బీఆర్ఎస్ నాయకులు స్థానిక పోలీసు స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసారు. ముందుగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్, కోలా రాజు, బత్తుల నర్సింహులు, లంకపల్లి విశ్వనాథ్, మురాల దానియల్ ప్రదీప్, బద్దిబాబి, చిట్టిమల్ల అనిల్, మహమ్మద్‌గపూర్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం అంబేద్కర్ ప్రెస్‌క్లబ్ ఆవిర్భావం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*



భద్రాచలం పట్టణంలో నూతనంగా అంబేద్కర్ ప్రెస్‌క్లబ్ గురువారం ఆవిర్భావ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అలవాల రాజా పెరియార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. సమాజంలో చెడుని వెలికి తీయడంలో ముందంజలో ఉండాలని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేయాలన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకొని ముందుకు సాగాలని అన్నారు. పాత్రికేయులు ప్రతి ఒక్కరు ప్రజల పట్ల బాధ్యతగా ఉంటూ అనేక కథనాలు ప్రభుత్వానికి చేరవేయాలని అన్నారు. ఈ సందర్భంగా నూతన అంబేద్కర్ ప్రెస్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహిసాక్షి రామాచారి, గౌరవ అధ్యక్షుడిగా పవన్ (టుడే నైన్ న్యూస్) (షణ్ముఖ వెలుగు తెలుగు దినపత్రిక), జనరల్ సెక్రటరి ఎస్.రామలింగేశ్వరరావు (నిర్భయ వార్త), సెక్రటరిగా ప్రవీణ్ (చార్మినార్ జిల్లా స్టాఫర్), పీ.రవీందర్ (చార్మినార్ టీవీ), పీ.రవ (అక్షర విజేత) అహమ్మద్ (స్టేట్ న్యూస్), టీ.సాయి, ముదిగొండ రాజేష్ (ఆర్‌టీవీ నిఘా న్యూస్)లను ఎన్నుకున్నారు.

## అన్నదానానికి రూ.50వేల విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీసాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబా వారికి అభిషేకం, అర్చనలు జరిపారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి పాడారు. భద్రాచలం శ్రీసాయిబాబా ఆలయ వ్యవస్థాపకుడు, ఆలయ నిర్మాణ కర్త అయిన కోనేరు కృష్ణారావు జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు బాబా ఆలయంలో జరుగు అన్నదాన కార్యక్రమానికి రూ.50వేల విరాళాన్ని అధ్యక్షుడు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి అందించారు. గురువారం అన్నదానంలో 1000 మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వృద్ధ ఆశ్రమానికి భోజనం అందజేశారు. ఉపాధ్యక్షుడు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు బీజేపీ ప్రభుత్వానికి సమ్మె(ట) పోటు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలని నిరసన తెలుపుతున్న ఢిల్లీ రైతులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం ముళ్ళకంచెలు సృష్టించి ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని, నిరంకుశ బీజేపీ ప్రభుత్వంపై పోరుసాగిస్తూ భారత ట్రేడ్ యూనియన్ సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మిక సమ్మె గ్రామీణ బంద్‌ను ప్రజలు పాటించాలని సీఐటీయూ మండల కన్వీనర్ తిరుపతయ్య పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ కార్మికులు 15మంది, వెంకన్న, శ్రీను, దిలీప్, రాయల వెంకటేశ్వర్లు, భయ్యా రాము, ప్రతాప్, ఐఎఫ్‌టీయూ మండల నాయకులు మల్సూర్, రమేష్ పాల్గొన్నారు.

## కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో నృసింహాయాగం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



గో గోవింద కల్పవృక్ష నారసింహ సాలగ్రామ సన్నిధిలో శ్రీనృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్న శ్రీలక్ష్మీ నృసింహ యాగం, గురువారం ఉదయం విశ్వక్సేన పూజతో ప్రారంభమై మధ్యాహ్నం పూర్ణాహుతితో మొదటి రోజు పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకులు మాట్లాడుతూ .. డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ మరుసటి రోజు నుండి మండల కాలం పాటు నృసింహ దీక్షలు స్వీకరించడం జరుగుతుదని, దీక్ష ముగింపు సమయంలో ఇలా మూడు రోజుల పాటు నియమ నిష్టలతో నృసింహ యాగాన్ని ప్రతి రోజు లక్షగోమయ పిడకలతో, విశేషమైన హోమద్రవ్యాలతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే శనివారం చివరి రోజున మహాపూర్ణాహుతి ఉంటుందని, తదనంతరం గరుడముడితో అహోబిలం యాత్ర ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌శర్మ, రుత్వికులు, భక్తులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు బల్లాలు వితరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాద్రి రామయ్యకు ముసులూరి మస్తాన్‌రావు, లక్ష్మీ దంపతుల శ్రీస్వామి వారి ఆరగింపు ప్రసాదంకు ఉపయోగించే బల్లాలను విరాళంగా అందజేశారు. ముందుగా గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు ముందుగా ఈ బల్లాలను దేవస్థాన అధికారులకు అందజేశారు. అనంతరం శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ బల్లాల విలువ రూ.30వేలు ఉంటుందని దేవస్థాన అధికారులు వెల్లడించారు.

## సైన్స్‌ఫేయిర్ పోటీలలో సెయింట్స్ ఫాల్స్ విద్యార్థుల ప్రతిభ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సైన్స్ ఇన్స్‌పైర్ మనక్ 2022 -2023 జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో స్థానిక సెయింట్ ఫాల్స్ పాఠశాల విద్యార్థి కుమారి, టీ.శ్రీవర్షిక రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని జిల్లా సైన్స్ ఫెయిగ్ విభాగం అధికారి చలపతి రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కే.అబ్రహం, ప్రధానోపాధ్యాయురాలు కే.రాధామంజరిలను అభినందించారు. పాఠశాల ప్రతి సంవత్సరం సైన్స్ విభాగానికి సంబంధించి భవిష్యత్తులో మంచి విజయాలు అందుకోవాలని కోరుతూ ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ కే.అబ్రహం మాట్లాడుతూ .. పాఠశాల విద్యార్థులు సైన్స్ విభాగాలలో వివిధ స్థాయిలో విజయం సాధించడానికి నిరంతరం కృషి చేస్తూ ఉన్నతమైన మార్గాన్ని చేరి లక్ష్యం సాధించేలా తీర్చిదిద్దుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.రాధామంజరికి అభినందనలు తెలియజేసి, ఉపాధ్యాయులను, విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రాధామంజరి ఈ సందర్భంగా విద్యార్థులను సైన్స్ ఉపాధ్యాయులను అభినందించి భవిష్యత్తులో ఎన్నో విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు.

# డబుల్‌బెడ్‌రూంలను లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

పట్టణంలో నిర్మించిన రెండవ విడత డబుల్‌బెడ్‌రూం ఇండ్లను తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గత సంవత్సరం మార్చి నెలలో రెండవ విడత డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను రెవెన్యూ అధికారులు పూర్తి చేశారని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా నిరుపేద గిరిజనులకు 117 డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయించి తహసిల్దార్ కార్యాలయం నందు లబ్ధిదారులు రావాలని గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇల్లు లేని నిరుపేద గిరిజన లబ్ధిదారులు ఎంతో ఆశతో గ్రామసభ వద్దకు రావడం, ఇతర పార్టీల నాయకులు, గిరిజనేతలకు, పార్టీలకు, కూడా ఇండ్లను ఇవ్వాలనే స్వార్ధ రాజకీయంతో గొడవ వేయడం వలన ఇండ్ల పంపిణీ నిలిచిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఈ విషయంతో నాయకు సంబంధం లేదని, గతంలో కేటాయించిన నిరుపేద లబ్ధిదారుల పేర్లు ఒక్కటి కూడా తీసివేయమని, అందరికి



ప్రభుత్వ ఆదేశాలనుసారం ఇండ్లు ఇవ్వడం జరుగు తుందని అనడం తప్ప అవరణలోకి రాలేదని వాపోయారు. విష యంపై అసెంబ్లీలో ప్రస్తావిం చాలని కోరారు. ముఖ్య మంత్రిని ఒప్పించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరం గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు ఇవ్వకపోవడం సమంజసం కాదని ప్రభుత్వానికి, అధికారులకు, తక్షణమే నిరుపేద ప్రజలకు ఇండ్లు ఇవ్వాలని, లేనిపక్షంలో భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుందని అన్నారు.

# విద్యార్థులు చదువుకుని ప్రయోజకులు కావాలి

## ప్రొఫెసర్ టి.గోపి

బోనకల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుకుని ప్రయోజకులు కావాలని ప్రొఫెసర్ టి.గోపి అన్నారు. గోవిందాపురం, లక్ష్మీపురం హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులకు న్యూలక్ష్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఎం ప్రభావతి అధ్యక్షతన గురువారం అవగాహనా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ గోపి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదవడం వల్ల ఉన్నత శిఖరాలను అధిరోహించుతారని, మనం ఎందుకోసం చదువుకుంటున్నామని ఒక అవగాహన ఉండాలన్నారు. ఆస్తులు, అంతస్తులు ఉన్న కుటుంబాల పిల్లలు కూడా చదువుకుంటున్నారని అందువల్ల చదువులో మహత్యం





ఉందని పిల్లలందరూ గ్రహించాలన్నారు. చదువుకోడం వల్ల జ్ఞానం, తెలివి పెరుగుతుందన్నారు. ఉపాధి పెరుగుతుందన్నారు. ఆర్థికంగా కూడా స్థితిమంతులు అవుతారని అన్నారు. బతుకులో కూడా వెలుగులు నింపుతుందని అన్నారు. సామాన్యమైన కుటుంబాల్లో పుట్టిన పిల్లలు కూడా చదువుకోవడం వల్ల అంతర్జాతీయ స్థాయి కంపెనీల్లో ఉన్నత స్థానాలకు ఎదిగారని అన్నారు. చదువును మొక్కుబడిగా కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, అది గుర్తు పెట్టుకుని చదివి ప్రయోజకులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యూలక్ష్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గరిడేపల్లి సత్యనారాయణ, బాలస్వామి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 16న జరిగే కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

చింతకాని, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శుక్రవారం జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సిపిఐ(ఎం), సిపిఐ మండల కార్యదర్శులు మడివల్లిగోపాలరావు, పావులూరి మల్లిఖార్జున్‌రావులు అన్నారు. గురువారం చింతకాని సిపిఐ(ఎం) కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారిరువురు మాట్లాడారు. ఈనెల 16న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరగబోయే గ్రామీణ భారత్ బంద్‌కు ప్రజలంతా సహకరించాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కుల రక్షణలో ఘోరంగా విఫలమైందన్నారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కనీస ప్రయోజన కార్మిక చట్టాలను కూడా అమలు చేయడం లేదన్నారు. 44 రకాల శ్రామిక చట్టాలను నాగులు కోడ్‌లుగా కుదించి వేసిందన్నారు. ఫలితంగా కార్మిక వర్గ ప్రయోజనాలకు బదులుగా యాజమాన్యాలకు ప్రయోజనకారిగా మారిందన్నారు. దేశంలో 40 కోట్ల దికిపైగా అసంఘటిత రంగ కార్మికులు కనీస హక్కులు, సౌకర్యాలు లేక యాజమాన్యల దోపిడీకి, ప్రయివేటు, ప్రభుత్వాల శ్రమ దోపిడికి గురవుతున్నారని అన్నారు. దేశంలో సుమారు 75 కోట్ల మంది ప్రజలు రోజుకు మూడు పూటలా తిండి కూడా తినలేని దీనస్థితిలో



ఉన్నారని అన్నారు. మరోపక్క ఆదానీ, అంబానీలాంటి ధనికులు మాత్రం కుబేరులుగా మారుతూ ప్రపంచ ధనికుల స్థానానికి పోటీ పడుతున్నారని అన్నారు. శుక్రవారం విద్యాసంస్థలు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు బంద్‌కు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) నాయకులు వత్సవాయి జానకి రాములు, తోటకూరి వెంకట నర్సయ్య, ఆలస్యం రవి, రాచబంటి రాము, కాటబత్తిని వీరబాబు, దేశబోయిన ఉపేందర్, గడ్డం రమణ, మాదిన్ని రవి, గడ్డం కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి ఎంపిడివోగా మర్రి ఎర్రయ్య బాధ్యతలు

నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

నేలకొండపల్లి ఎంపిడివోగా మర్రి ఎర్రయ్య బాధ్యతలు స్వీకరించారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీలలో భాగంగా ఇక్కడి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్న కే.జమలారెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడుకు బదిలీ అయ్యారు. కాగా, సూర్యాపేట జిల్లా లోని మఠంపల్లి ఎంపిడివోగా పని చేస్తున్న మర్రి ఎర్రయ్యను ఇక్కడి పండల ప్రజా పరిషత్ కార్యాలయంకు బదిలీ చేసారు. నేలకొండపల్లి ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన మర్రి ఎర్రయ్యను పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు కల్సి శుభాకాంక్షలు తెలిపారు.



# చెరువుమాధారంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో చెరువుమాధారం గ్రామం నందు గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో పల్లె దవాఖానా వైద్యులు డాక్టర్ నిరోషా రోగులకు వైద్య సేవలను అందచేసారు. వైఆర్‌జి కేర్ లింక్ వర్కర్ సౌజన్య రోగులకు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ నిరోషా మాట్లాడుతూ ప్రజలు తమ ఆర్యోగ సమస్యల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె చెప్పారు. ప్రజల కోసం నిర్వహించే ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ కే.సౌజన్య, ఏఎన్ఎంలు జ్యోతి, శ్రీదేవి, ఆశ వర్కర్‌లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.






# చిరునోముల పాఠశాలను పరిశీలించి జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

బోనకల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి వసతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమ్మగాని ధర్మభిక్షం జయంతి వేడుకలు




బోనకల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

పార్లమెంట్ మాజీ సభ్యులు, స్వతంత్ర సమర యోధులు, అఖిల భారత గీత పనివారల కార్మిక సమాఖ్య ఫౌండర్ బొమ్మగాని ధర్మభిక్షం 102వ జయంతి వేడుకలు ముష్టికుంట్ల గ్రామంలో సంఘం జిల్లా నాయకులు బంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గీతపనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసరి శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ బొమ్మగాని ధర్మ భిక్షం జయంతి ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బొమ్మగాని ఎన్నో అవమానాలు పడి ఎంతోమంది పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేసినా కూడా రాష్ట్రం కోసం పోరాడి జైలు జీవితం గడిపారన్నారు. నాడు నవాబు పెట్టిన ఇబ్బందులు తట్టుకుని పోరాటం చేసిన అమర వీరుడు బొమ్మగాని ధర్మ భిక్షం అని కొనియాడారు. పేదల పిల్లల కోసం సొంత ఖర్చులతో పలు హాస్టల్స్ ఏర్పాటు చేసిన ఘనత బొమ్మగానిదని కొనియాడారు. అనంతరం సంఘం జిల్లా నాయకులు పరసగాని లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని, బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహాంను ఖమ్మం నగరంలో ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముష్టికుంట్ల గ్రామస్తులు పాల్గొన్నారు.




## భారీగా గంజాయి పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 15 - (ప్రభాతవార్త):*

జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు ఓ కారులో సీలేరు నుంచి మహారాష్ట్రకు గంజాయిని తరలిస్తున్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం ఉదయం పట్టుకున్నట్లు సమాచారం. అయితే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు.

## కలిసి పోరాడుదాం... కార్మిక హక్కులను కాపాడుకుందాం

*కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - (ప్రభాతవార్త):*




కలిసి పోరాడుదాం... కార్మిక హక్కులను కాపాడుకుందామని, సంఘటిత, అసంఘటిత కార్మికులారా తరలిరండి అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. గురువారం శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సంఘటిత, అసంఘటిత కార్మికులపై ఉక్కుపాదం మోపిన మోడీ ప్రభుత్వంను గద్దె దింపాలని, గత పది సంవత్సరాలుగా కేంద్రంలో పాలన సాగిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మికులపై అనేక రకాల కేసులను మోపిందని అన్నారు. గ్రామాల్లో కార్పోరేట్ వ్యాపారాల వల్ల చిన్న, సన్న, వ్యాపారస్తులు ఎంతో నష్టపోతున్నారని అన్నారు.నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతుల ఆర్థిక వ్యవస్థపై భారం మోపిందని అన్నారు. గెద్దాడ రమేష్, ఏజే రమేష్, మల్లికార్జున్‌రావు, వీరస్వామి, విశ్వనాథం, విజయలక్ష్మిలు పాల్గొన్నారు.

## కాటాలో మోసం చేసిన దళారులపై కేసు నమోదు: ఎస్సై మాచినేని రవి

*చంద్రుగొండ, ఫిబ్రవరి 15 - (ప్రభాతవార్త):*



మండలంలోని బాలికుంట గ్రామంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన దేవురుపల్లి నరసింహారావు, ఎస్‌కే దస్తగిరి అనే ఇద్దరు మిర్చి దళారులు బుధవారం బాలికుంట గ్రామానికి చెందిన తేజావత్ సురేష్‌తో పాటు మరికొందరు రైతుల వదనద మిర్చి కొనుగోలు చేశారు. మిర్చి కాటాలో మోసం జరిగినట్లు గుర్తించిన రైతులు వారిని నిలదీయగా జరిగిన మోసాన్ని అంగీకరించిన వ్యక్తులపై సురేష్‌తో పాటు కొందరు రైతులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు... ఇవ్వడంతో గురువారం ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాచినేని రవి తెలిపారు. మండలంలో ఇలా ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలో దళారులు రైతులను మోసం చేసినట్లు తెలిస్తే పోలీసులు సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్సై తెలిపారు.

## ఎస్సైగా రమణారెడ్డి

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 15 - (ప్రభాతవార్త):*



లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సైగా రమణారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న సంతోష్ ఖమ్మం ఖానాపూర్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వచ్చిన రమణారెడ్డి బాధ్యతలు చేపట్టారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు.

# కాటాలో దోపిడీ...

**- దళారుల నిర్వాకంతో అవాక్కైన మిర్చీ రైతులు**

**- నమ్మించి పట్టుకున్న గిరిజన రైతులు**

**- మోసగాళ్లను దేహశుద్ధి చేసిన గ్రామస్తులు**

*చంద్రుగొండ, ఫిబ్రవరి 15 - (ప్రభాతవార్త):*

కాటాలో రిమోట్ అమర్చి రైతులను మోసం చేస్తున్న ఇద్దరు దళారీ వ్యాపారులను నమ్మించి గిరిజన రైతులు పట్టుకున్న వైనమిది. అసలే ఈ ఏడాది చీడపీడల కారణంగా



రైతులు మిర్చి పంట నష్టపోయారు. అరకొరగా చేతికి వచ్చిన పంటను అమ్ముదామంటే వ్యాపారాలు కాటా రూపంలో మోసం చేస్తుండటంతో రైతుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ క్రమంలో మోసం చేసిన ఇద్దరు వ్యాపారులను గ్రామస్తులు దేహశుదినద చేసిన సంఘటన మండలంలోని బెండాలపాడు గ్రామంలో బుధవారం సాయంత్రం జరిగింది. వివరాలిలా ఉన్నాయి... మండలంలోని బెండాలపాడు గ్రామానికి చెందిన తేజావత్ సురేష్ అనే రైతు వద్ద ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మల్లారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యాపారులు మిర్చి కొన్నారు. కాటా పెడ్తే 25 క్వింటాళ్ల 53 కేజీలు వచ్చింది. అనుమానం వచ్చిన సురేష్‌తో పాటు మరికొంతమంది మళ్లీ కాటా పెట్టాలని వ్యాపారులను డిమాండ్ చేశారు. రెండు వాహనాల్లో లోడ్ చేసిన మిర్చిని దామరచర్ల వద్ద వేబ్రిడ్జి వద్ద కాటా పెట్టించారు. వేబ్రిడ్జి వద్ద అదే మిర్చి 31 క్వింటాళ్ల 10 కేజీలు వచ్చింద.ఇ 5 క్వింటాళ్ల 57 కేజీలు తేడా రావడంతో మోసపోయామని అర్థం చేసుకున్న రైతులు మిర్చిలోడుతో ఉన్న వాహనాలను మళ్లీ తమ గ్రామం బెటాలపాడుకు తరలించారు. ఈ విషయంపై చంద్రుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ ఇసుక లారీల పట్టివేత

*పాల్వంచ రూరల్, ఫిబ్రవరి 15 - (ప్రభాతవార్త):*



ఆంధ్రా నుంచి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఐదు ఇసుక లారీలను పాల్వంచ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 5 లారీలను పట్టుకొని ఎస్సై శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల బాండ్‌లు రాజ్యాంగ విరుద్ధం

**-సుప్రీం సంచలన తీర్పు**

**-తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన సీపీయం ఖమ్మం జిల్లా కమిటీ**

*ఖమ్మం, (ప్రభాతవార్త) :*

రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై గురువారం సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్‌లు హర్షం వ్యక్తం చేసి స్వాగతించారు. ఈ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలుపు చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎన్నికల బాండ్లను వ్యతిరేకిస్తూ సీపీయం ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరితో పాటు ఇతర ప్రముఖులు సుప్రీం కోర్టులో పిటీషన్ వేశారు. ఈ తీర్పును సీపీయం పార్టీ స్వాగతిస్తుంది. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విదేశాలలో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి దేశంలో ఉన్న ప్రజల జన్‌ధన్ ఖాతాలలో రూ.15లక్షలు వేస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చి వెయ్యకపోగా, ఎన్నికల్లో డబ్బులు ఖర్చు పెట్టటానికి ఎన్నికల బాండ్లను తీసుకొచ్చారని విమర్శించారు. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వానికి, మోడీకి చెంపపెట్టు లాంటిదని అన్నారు. బాండ్లు తీసుకురావడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త ::*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి నిర్వహించే నిత్యాన్నదానానికి రూ. 25లక్షల విరాళాన్ని యూఎస్ఏకు చెందిన డా.రాధిక అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ఈ విరాళాన్ని ఏలూరుకు చెందిన తన తండ్రి డా.యార్లగడ్డ చంద్రమౌళి ద్వారా దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి చెక్కును అందజేశారు.

## క్రిస్టియన్, మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషం

**-బిఎస్‌పి జిల్లా అధ్యక్షుడు బుర్ర ఉపేంద్ర సాహు**

*ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):*



రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలం, జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేసుకుంటున్న క్రిస్టియన్, మైనార్టీలపై దాడికి వ్యతిరేకంగా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ.. జన్వాడలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు, మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబంధించిన నాయకులు మూకుమ్మడిగా మెథడిస్ట్ చర్చిలోకి చొరబడి విచక్షణ రహితంగా ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి 50 మందికి పైగా గాయపరచడం అమానుషం అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడే బీజేపీ దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ గుండాలు ఈ దుశ్చర్యకు ప్లాపడడం జరిగిందన్నారు. ఈ ఘటనలో పాల్గొన్నటువంటి దుండగులను అందరిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ బాధితులకు అండగా, ముస్లిం, క్రైస్తవ మైనార్టీలను కాపాడుకోవడానికి రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు చేపట్టడానికైనా వెనకాడదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జీలు ఎం.పుల్లయ్య, నారపోగు ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్ గౌడ్, బి.ఉపేందర్, పల్లె పోగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, నాయకులు దారెల్లి రమేష్, షేక్ అఫ్జల్, వంశీ, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, రాజీవ్, బొడ్డు బాబురావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యను పరామర్శించిన మేయర్ నీరజ

*ఖమ్మం కార్పొరేషన్ (ప్రభాతవార్త):*



పద్మశ్రీ పురస్కారం అవార్డు గ్రహీత వనజీవి రామయ్య(దరిపల్లి రామయ్య)ని నగర మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మంలు పరామర్శించారు. గురువారం రామయ్య నివాసనముకు వెళ్లి వారిని పలకరించి, ఆరోగ్య, ఆర్థిక విషయాలు అడిగి తెలుసుకున్నారు. రామయ్య కుమారుడు సైదులు మేయర్ వద్ద గతంలో కొంతకాలం డ్రైవర్‌గా పనిచేశారు. గత సంవత్సరం జూలై మాసంలో గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చిన వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ధైర్యం చెప్పారు.

# రైతులు అధునాతన పద్ధతులు పాటించాలి

**- ఆకాశవాణి రైతులకు అందిస్తున్న సమాచారం ఎంతో విలువైంది**

**- రేడియో కిసాన్ దివస్ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు**



కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ అధిక దిగుబడి సాధించాలని, ఆకాశవాణి ద్వారా రైతులకు అందిస్తున్న వ్యవసాయ సమాచారం ఎంతో విలువైందని శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. గురువారం జిల్లా కొత్తగూడెం ఆలిండియా రేడియో ఆధ్వర్యంలో కిసాన్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం కేంద్రంలో స్టేషన్ ప్రోగ్రాం హెడ్ భైరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కేవీకే కో ఆరినడనేటర్ లక్ష్మీనారాయణమ్మ, డాక్టర్ రవికుమార్, ఉద్యాన అధికారి మరియన్న, అశ్వారావుపేట వ్యవసాయ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శిరీషలు మాట్లాడారు. రైతులు సాగు చేస్తున్న పంటలు అధిక దిగుబడి సాధించాలంటే అధునాతన పద్ధతులు పాటించాలని సూచించారు. యువత తయారు చేస్తున్న అధునాతన వ్యవసాయ పరికరాలను వినియోగించి మందుల పిచికారి, కలుపుతీత, పంటలు కోత, నూర్పిడి తదితర పనులకు ఉపయోగించి దిగుబడి పెంచుకోవాలన్నారు. నేల, భూసారాన్ని బట్టి అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను వాడాలని కోరారు. సాధ్యమైనంత వరకు సేంద్రీయ ఎరువులు వాడి పంట దిగుబడి పెంచుకొని రైతులు ఆర్థికంగా రైతు నిలబడాలని అన్నారు. ఈసందర్భంగా ఆదర్శ రైతులు, ఉత్తమ రైతులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గొట్టిపాటి వెంకటేశ్వరరావు, నూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## బంజారాల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సేవాలాల్

**- డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:



బంజారా జాతి సంక్షేమం కోసం అనునిత్యం పోరాడిన మహోన్నత వ్యకినత వారి ఆరాధ్య దైవం సేవాలాల్ అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ పట్టణ పరిధిలోని జగ్గుతండాలో జరిగిన కార్యక్రమంలో కొత్వాల సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సమాజ శ్రేయస్సు కోసం సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమని అన్నారు. గిరిజన బిడ్డలు అభివృద్ధిలో పురోగమించడం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి సేవాలాల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ కోటి నాయక్, గుగులోత్ బాబు నాయక్, మాలోత్ కిరణ్ కుమార్, లావుడ్యా సురేందర్, భూపతి, బానోత్ వీరప్రసాద్, బిక్షు, రమేష్, జాటోత్ మంగ్యా, కందుకూరి రాము, చిరంజీవిలు పాల్గొన్నారు.

## అయోధ్య వెళ్లే రామ భక్తులకు ఘనంగా స్వాగత ఏర్పాట్లు: రంగాకిరణ్



కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: అయోధ్య బాలరాముని దర్శించు కునేందుకు రేపు కొత్తగూడెం భధ్రాచలం రోడ్ నుంచి తరలి వెళ్లేందుకు బయల్దే రుతున్న రామభక్తులకు భారీ స్వాగతం ఏర్పాట్లు చేస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 500 సంవత్సరాలుగా అయోధ్య రామ మందిరం నిర్మాణం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ప్రధాని మోడీ సారధ్యంలో అయోధ్య రామమందిరం నిర్మాణమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, భారతీయ రైల్వేలు సంయుక్తంగా ఆస్తా పేరుతో అయోధ్య రాముని దర్శించు కునేందుకు రామ భక్తుల కోసం ప్రత్యేకమైన రైళ్లు ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో కొత్తగూడెం నుంచి రైలు వెళ్లనుందని అన్నారు. ఆ బాలరాముని దర్శించుకునేందుకు వెళ్లే రామ భక్తులకు, హిందూ బంధువులు బీజేపీ కార్యకర్తలు వివిధ పరివార క్షేత్రాల కార్య కర్తలు పెద్ద సంఖ్యలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు చేరుకొని వారికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలపాలని పేర్కొన్నారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి

కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:



సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్ప సంఘసంస్కర్త అని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్ అన్నారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రావిలాల రామారావు, కాసాని రమేష్, పిట్టల రామారావు, రవికుమార్ నాయక్, బానోత్ రమేష్ నాయక్, ప్రసాద్, లావుడ్యా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి : జీవీకే మనోహర్

కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:



యువత క్రీడల్లో రాణించాలని సీనియర్ న్యాయవాది జీవీకే మనోహర్ అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. రామవరంలోని సాధన గ్రౌండ్‌లో రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రవీణ్ మెమోరియల్ ఆర్జేయం కప్ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రికెట్ పోటీలను ప్రారంభించారు. రాజేందర్ సేవా సంస్థ అధ్యక్షుడు యెర్రా కామేష్, సాయి, శరత్, నున్న శివ, జేమ్స్ , సర్వేష్‌లు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి - నలుగురు అరెస్టు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: పేకాట స్థావరంపై కొత్తగూడెం టూటౌన్ పోలీసులు దాడులు నిర్వహించగా నలుగురు పట్టుబడ్డారు. ఒకరు పరారైన సంఘటన గురువారం టూటౌన్ పరిధిలోని పెనగడప గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... టూటౌన్ సీఐ రమేష్‌కుమార్ తెలిపిన వివరాలు. పెనగడప శివారు ప్రాంతంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా కట్టా శ్రీను, కట్టా సందీప్, ఆకిరెడ్డి రామకృష్ణ, కట్టా కార్తీక్‌లను అదుపులోకి తీసుకన్నారు. వారి వద్ద నుంచి రూ.5 వేలు నగదు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు, వారిలో అల్లి వినయ్ పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.

## ప్రతిభలో ఉచిత వైద్యశిబిరం

చంద్రుగొండ, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:




మండల కేంద్రమైన చంద్రుగొండలోని ప్రతిభ విద్యాలయంలో గురువారం కొత్తగూడెంలోని ఆగిస్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. విద్యాలయంలోని పిల్లలకు డాక్టర్ పి.కవిత దంత పరీక్షలను నిర్వహించారు. విద్యార్థులకు పేస్టు, మౌత్‌వాష్ ఉచితంగా పంపిణీ చేశారు. అవసరం ఉన్న పిల్లలకు కొత్తగూడెంలో వైదనయం అందిస్తామని డాక్టర్ కవిత అన్నారు. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు పర్వీన్, షబాన, తాతారావులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను కలిసిన ఎంపీపీ

చుంచుపల్లి, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:



పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో తెలంగాణ రాష్ట్రంలో భారీగా జరిగిన అధికారుల బదిలీల్లో భాగంగా ఖమ్మం జిల్లాలోని ముదిగొండ మండల ప్రజాపరిషత్ మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తున్న వాసిరెడ్డి దుర్గా వెంకట అశోక్‌కుమార్‌ను చుంచుపల్లికి బదిలీపై నియమించారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బదావత్ శాంతి పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు.

## కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీకి నేషనల్ గుర్తింపు

పాల్వంచ, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త: స్థానిక పాల్వంచలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల అయిన కేఎల్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ మూడు విబాగాలకు సీఎస్ఈ, ఈసీసీ, త్రిపుల్‌ఈ లకు ఎన్‌బీఏ నిపుణులతో తనిఖీ బృందం గత ఏడాది డిసెంబర్ 8 నుంచి 10వ తేదీ వరకు అంశాల వారీగా అధ్యయనం చేసింది. అందుకు అనుగుణంగా అన్ని వసతులు ఉన్నాయని సిఫార్సు చేయగా కేఎల్ఆర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు బుధవారం ఎన్‌బీఏ గుర్తింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గుర్తింపు ఉన్న ఏకైక ఇంజనీరింగ్ కాలేజీలగా కేఎల్ఆర్ అని తెలపడం సంతోషంగా ఉందని విద్యాసంస్థల చైర్మన్ కే.నాగమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సురేంద్ర కుమార్, డైరెక్టర్లు మురళీ ప్రసాద్, కాశీ విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.



# క్షణ..క్షణం..భయం..భయం

**-పేకమేడల్లా సింగరేణి క్వార్టర్ల ప్రహారీ గోడలు**
**-ప్రహారీలకు భీటలువాలుస్తున్న భారీ వృక్షాలు**
**-అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం**
**-భయాందోళనలో కార్మిక కుటుంబాలు**





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
సింగరేణి క్వార్టర్లలో నివాసముండే కార్మిక కుటుంబాలు క్షణ..క్షణం భయాందోళనలకు గురవుతున్నారు. కార్వర్ట ముందు నిర్మించిన ప్రహారీ గోడలు భీటలు వాలి ఎప్పుడు నేలకొరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు. కార్వర్ట ముందు ఉన్న భారీ వృక్షాల వేర్లు ప్రహారీ గోడల్లోకి వెల్లి భీటలు వాలుస్తున్నాయి. దీంతో ప్రహారీ గోడలు ఊగిసలాడుతూ ఎప్పుడు కూలుతాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలనీ వాసులు జీవిస్తున్నారు. ఈ ప్రహారీల ముందే చిన్నపిల్లలు నిత్యం ఆడుకుంటుండం గమనార్హం. అంతే కాదు కార్వర్ట ముందు కార్మికులకు సంబందించిన వాహనాలను సైతం నిలుపుదల చేస్తుంటారు. గతంలోనూ భారీ వృక్షాలు నేలవాలి విద్యుత్తు వైర్లపై పడటంతో విద్యుత్తు స్తంభాలు సైతం నేలమట్టమై విద్యుత్తుకు తీవ్రఅంతరాయం జరిగిన సందర్భాలు లేకపోలేవు. గురువారం మధ్యాహ్నం సమయంలో జేకే కాలనీలోని ఎస్డీ క్వార్టర్లలో ఒక్కసారిగా ప్రహారీగోడ చిన్నగాలికే ఊగిసలాడుతూ నేలమట్టమైంది. ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ఎటువట్టి ఇబ్బందులు జరగలేదు. ఇటువంటి ప్రమాదకర ప్రహారీ గోడలు ఇంకా ఉన్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతే కాకుండా ప్రమాదకరంగా ఉన్న భారీ వృక్షాలను సైతంం అధికారులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాలనీ వాసులు వాపోతున్నారు. సింగరేణి ఏరియా జీఎం ఈ విషయంపై ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిదంటూ కార్మికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందిస్తారా..లేక ఏదైనా ప్రాణోపాయం లేదా నష్టం కలిగే వరకు వేచిఉంటారా అనేది చూడాల్సి ఉంది.



## బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో మధు

**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 – ప్రభాతవార్త:**
పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా అధికారుల బదిలీలు జరిగాయి. ఈ నేపద్యంలో బదిలీప జిల్లాకు కేటాయించిన కొత్తగూడెం ఆర్డీవో మధు గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రియాంక ఆలను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## 18న సీఈవో ప్రవేశ పరీక్ష

**-ఐటిడిప పీవో ప్రతీక్‌జైన్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
గురుకుల జూనియర్ కళాశాలలో తెలంగాణ గిరిజన గురుకుల ప్రతిభ కళాశాలల్లో చేరేందుకు నిర్వహించే కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్సీ (సీఈవో) ప్రవేశ పరీక్షను ఈ నెల 18 (ఆదివారం) నిర్వహించనున్నట్లు ఐటిడిప ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 08 పరీక్ష కేంద్రాలు సీఈవో భద్రాచలం -2,యూఆర్‌జేసీ -మణుగూరు, యూఆర్‌జేసీ కొత్తగూడెం, ఆర్‌జేసీ అంకం పాలెం, సీవోఈ దమ్మపేట, ఈఎంఆర్ భద్రాచలం, ఈఎం ఆర్ సింగరేణి, ఆర్‌డీసీ ఖమ్మంలో సుమారు 3,081 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, వారికి కావాల్సిన ఏర్పాట్లను పూర్తి చేశామని ఆయన తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు 18వ తేదీ ఉదయం 8 గంటల వరకే వారికి కేటాయించిన గురుకులం పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. పరీక్షకు హాజర య్యే విద్యార్థులు హాల్ టిక్కెట్, ఆధార్‌కార్డు, ప్యాడ్, నీ లం, నలుపు వర్ణం పెన్నులు తీసుకొని రావాలని ఆయన అన్నారు.

## జూనియర్ కళాశాలలు ఏర్పాటుకు సిఎంకు వినతి



**దమ్మపేట/దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**
అశ్వారావుపేట నియోజకవర్గంలోని చంద్రుగుండ, దమ్మపేట మండలాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లు ఏర్పాటు చేయాలని కోరుతూ తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి అశ్వారా వుపేట శాసనసభ్యులు జారె ఆదినారా యణ గురువారం వినతి పత్రం అందిం చారు. హైదరాబాద్‌లో ముఖ్య మంత్రిని కలిసి వివరాలను తెలిపారు. ముఖ్యంగా రెండు మండలాలనుండి దాదాపుగా ప్రతి విద్యాసంవత్సరం 500 నుండి 600 వరకు విద్యార్థినిలు వివిద పట్టణాలకు ఇంటర్మీడియేట్ కొరకు వెళుతున్నారని అన్నారు. బాలికలు ఇతర ప్రాంతాలకు వెళ్ళి పై చదువులు చదవలేక ,అమ కుటుంభపరిస్థితితులు సానుకూ లంగా లేక ఉన్నత విధ్యలను మద్యలోనే నిలిఎ వేయాల్సి వస్తుందన్నారు. దానితో పాటుగా అన్ని సమయాలలో పై రెండు మండలాల నుండి పట్టణాలకు బస్ సౌకర్యం వసతులు కూడా అరకొరగానే ఉన్నాయ న్నారు. స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10వతరగతి వరకు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యా ర్థినిలు పట్టణాలలో ఇంటర్మీడియేట్ విద్యలో చాలా తక్కువ పర్సంటేజి మార్కులను సాధిస్తున్నారని, దీనికి కారణం సమయం వృధా అవడమే కారణం గా విద్యార్థులు చెబుతున్నారని తెలిపారు. ఉదయం 7గంటలకు రడీ లయ్యి బస్ కోసం ఎదురుచూడాల్సి ఉంటుందని, ఆ తర్వాత గంట సమయం ప్రయాణించి కళాశాలలకు వెళితే అక్కడ ఉపాధ్యాయులు భోధించే పాఠ్యాంశాలపై దృష్టిసారించడం కష్టతరమవుతుందన్నారు. మళ్ళీ తిరిగి తమ స్వస్థలాలాకు రావడానికి మస్ సౌకర్యంలేక అలిసిపోయి ఇంటికి వస్తే నిద్రించడమే తప్ప హోమ్‌వర్క్‌లు చేయలేని పరిస్థితి ఎదురువుతందన్నారు. దీనికి ఆర్థిక భారం కూడా తల్లిదండ్రులపై పడుతుందని, మరొక ప్రక్క అనారోగ్య సమస్యలు, టీజింగ్ సమస్యలతో సతమత మవుతూ పై చదువులకు వెళ్ళడానికి తల్లిదండ్రులు సహకరించడం లేదన్నారు. అందుకే దమ్మపేట, చంద్రుగుండ మండ లాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అనేది ఒక ప్రత్యేకమైన సమస్యగా దర్శన మిస్తుందని, ప్రతి సారి గ్రామస్థులంతా కోరే సమస్య అదొక్కటేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణాలశాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవపసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపి రేణుకాచౌదరి ఉన్నారు.



## ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 – ప్రభాతవార్త:**



ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవెన్యూ, పోలీస్, అటవీ, మైనింగ్, టీఎస్ఎండీసీ, రవాణా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో ఇసుక మానిటరింగ్ సమావేశం నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేపట్టేందుకు అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టుల వదనద 24 గంటలు వాహనాలు తనిఖీలు చేపట్టాలని చెప్పారు. మణుగూరు, పినపాక మండలాల్లో వాహనాలు తనిఖీలు చేపట్టేందుకు చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని అన్నారు అనుమతి ఉన్న ఇసుక రీచ్‌ల నుంచి మాత్రమే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని, అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుక తీస్తే కఠిన చర్యలు చేపట్టాలని మైనింగ్, టీఎస్ఎండీసీ, రెవెన్యూ, పోలీస్ అధికారులకు సూచించారు. ఇసుక, అక్రమ రవాణా, పరిమితికి మించి అదనపు లోడ్‌తో రవాణా చేస్తే పోలీసు కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు, ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, అటవీశాఖ అధికారి కిష్టాగౌడ్, అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో విద్యాచందన, ఏఎస్పీ పరితోష్ పంకజ్, రవాణాధికారి వేణు, మైనింగ్ ఏడీ జైసింగ్, టీఎస్ఎండీసీ పీవో శ్రీనివాస్, సర్వే ఏడీ కుసుమకుమారి, డీఎస్పీలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఆవిష్కర్తలు, రైతులు మధ్య సంబంధాలను పెంపొందించేందుకు వన్డే వన్ ఎగ్జిబిషన్

**- ప్రారంభించిన అదనపు కలెక్టర్ రాంబాబు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 – ప్రభాతవార్త:**





ఆవిష్కర్తలు, రైతులు మధ్య సంబంధాలను పెంపొం దించుకోవడానికి వన్డే వన్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గురు వారం ఐడీవోసీ కార్యాలయంలో టీఎస్ఐసీ, నాబార్డు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్డే వన్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. టీఎస్ఐసీ, నాబార్డు ఏర్పాటు చేసిన వన్డే వన్ ఎగ్జిబిషన్ విజయవంతంగా నిర్వహించడం పట్ల అభినందించారు. క్షేత్ర స్థాయి ఆవిష్కరణల ప్రదర్శన నిర్వహించినట్లు చెప్పారు. రైతులకు అండగా నిలిచే ప్రత్యేక కార్యక్రమం అని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమానికి 750 మందికి పైగా రైతులు, ప్రరజలు ఆసకినత కలిగిన వ్యక్తులు హాజరయ్యారని అన్నారు. వ్యవసాయం, నీటి వ్యవస్థలు, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణ సంఘాలను మెరుగుపర్చడానికి మార్గాలను కనుగొన్న 30 మంది ఆవిష్కర్తల నుంచి వారి కొత్త ఆలోచనలను ప్రదర్శనలను వీక్షించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి మరియన్న, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బీఎస్‌పి నిరసన ప్రదర్శన

**క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి హేయమైన చర్య**

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టు చేయడంపై సమావేశం**

**బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు**



ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః

క్రిస్టియన్ మైనార్టీలపై ఆర్ఎస్ఎస్ దాడి అమానుషమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం, జన్వాడ గ్రామంలో మెథడిస్ట్ చర్చిలో ప్రార్ధనలు చేసుకుంటున్న క్రిస్టియన్ మైనార్టీలపై దాడికి వ్యతిరేకంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బుర్ర ఉపేంద్ర సాహు మాట్లాడుతూ.... జన్వాడలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు, మనువాద ఆధిపత్యకుల పార్టీలకు సంబందించిన నాయకులు మూకుమ్మడిగా, అమానుషంగా మెథడిస్ట్ చర్చిలోకి చొరబడి విచక్షనా రహితంగా ఇనుప రాడ్లు, కర్రలతో దాడి చేసి 50మందికి పైగా గాయపరచడం అత్యంత దుర్మార్గ చర్య అన్నారు. ఈ దాడిలో 50మందికి పైగా గాయపడగా ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. రాష్ట్ర రాజధానికి 8కిలోమీటర్ల దూరంలోనే0 ఈ దుశ్చర్య జరిగిదంటే ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా...? అని ప్రశ్నించారు. దాడిలో గాయపడిన వారిని పరామిర్శంచడానికి బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, బహుజనులు శ్రెయోభిలాషి డా॥ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెలుతున్న క్రమంలో మార్గమధ్యలోనే అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ సందర్భంగా ఘటన జరిగిన 3రోజులు కావస్తున్నబీఎస్పీ మినహా, ఇప్పటివరకు ఒక్క రాజకీయ పార్టీ కూడా ఈ దాడి గురించి మాట్లాడకపోవడం శోఛనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లీం, క్రైస్తవ మైనార్టీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నటువంటి పార్టీలకు తగిన బుద్ది చెప్పాలన్నారు. దాడిలో పాల్గొన్న దుండగులందరినీ వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జీలు ఎం పుల్లయ్య, నారపోగు ఉదయ్, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు అయితగాని శ్రీనివాస్‌గౌడ్, బి ఉపేందర్, పల్లెపొగు విజయ్, బచ్చలకూరి బాలరాజు, నాయకులు దారెల్లి రమేష్, షేక్ అఫ్జల్, వంశీ, శ్రీనివాస్, నెమలి శ్రీకాంత్, రాజీవ్, బొడ్డు బాబురావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.






## కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా రవాణా శాఖాధికారి ఆఫ్రిన్‌సిద్ధిఖి

ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః

బదిలీపై జిల్లాకు విచ్చేసిన జిల్లా రవాణా శాఖాధికారి ఆఫ్రిన్ సిద్ధిఖి గురువారం జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## కలెక్టర్‌ను కలిసిన వైరా మున్సిపల్ కమిషనర్

ఖమ్మం,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః



నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన వైరా మున్సిపల్ కమీషనర్ సిహెచ్ వేణు బదిలీపై వైరా మున్సిపల్ కమీషనర్‌గా వచ్చిన వేణు జిల్లా కలెక్టర్‌ను కలిసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైరా మున్సిపల్ స్దితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్

ఖమ్మం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ః



బదిలీపై సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా విచ్చేసిన రవిబాబు గురువారం జిల్లా కలెక్టర్‌ను కళిశారు. నూతన కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ విపి గైతమ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్‌కు సత్తుపల్లి మున్సిపల్ కమీషనర్ రవిబాబు పరిచయమైయ్యారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యా హవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్ర ధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంక ల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్య పూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీ ర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొ న్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్ల ను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రో చ్ఛం ˘ణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనం తరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణ లడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గిరిజన గురుకుల విద్యార్థుల ప్రతిభ

**-పరీక్ష రాసిన 258 మందిలో 114 మందికి మెయిన్స్‌కు అర్హత**

**-అభినందించిన ఐటిడిఏ పీవో, గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి**





భద్రాచలం, ప్రభాతవార్త :

ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన గురుకుల బాలబాలికలు తమ ప్రతిభ చాటారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో గిరిబిడ్డలు మెరిశారు. విడుదలైన పరీక్ష ఫలితాల్లో ర్యాంకుల పంట సృష్టించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి .. ఈ ఏడాది ఖమ్మం రీజియన్‌లో గల గిరిజన గురుకులానికి చెందిన 258 మంది బాలబాలికలు జేఈఈ మెయిన్స్ పరీక్షకు హాజరయ్యారు. మంగళవారం విడుదలైన జేఈఈ పరీక్ష ఫలితాల్లో 258 మందికి గాను 114 మంది విద్యార్థి, విద్యార్థినులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు క్వాలిఫై కావడం గమనార్హం. ఇందులో సీవోఈస్ నించి 133మంది జేఈఈ పరీక్ష రాయగా 75 మంది, నాన్ -సీవోఈస్ 125 మంది రాయగా 39 మంది విద్యార్థులు క్వాలిఫై అవ్వడం జరిగింది. ఇందులో వి.వేణు, యూఆర్‌జేసీ సింగరేణి నుండి 92.74 పర్సంటేజ్‌తో మొదటి స్థానంలో నిలవగా, సీవో దమ్మపేట నుండి డీ.ఆకాష్ 90.77 పర్సంటేజ్‌తో ద్వితీయ స్థానంలో ఫలితాలు సాధించారు. ఖమ్మం రీజియన్ గిరిజన గురుకుల కళాశాల నుండి 258 మంది గిరిజన బాలబాలికల్లో 114 మంది జేఈఈ మెయిన్స్ అర్హత సాధించి అడ్వాన్స్‌కు క్వాలిఫై అవ్వడానికి ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ సూచనలు, సలహాలు పాటిస్తూ అంకిత భావంతో పాఠశాల బోధించిన లెక్చరర్‌లు ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లనే సాధ్యం అయ్యిందని గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయాధికారి టీ.వెంకటేశ్వరరాజు పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్‌లో సత్తా చాటిన గిరిబిడ్డలను భద్రాచలం ఐటిడిఏ పీవో, ఆర్సీవో టీ.వెంకటరాజు బాలబాలికలను అభినందించారు.

## కొత్తగూడెంలో బంగ్లాదేశ్ వాసులు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 15 – ప్రభాతవార్త:

ఎలాంటి అనుమతులు లేకుండా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో బంగ్లాదేశ్ నుంచి వచ్చిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. అయితే పాస్‌పోర్టు లేకుండానే గత రెండు నెలలుగా ఎవరి కంటపడకుండా వీరు మేషన్ పనులు చేసుకుంటూ ఇక్కడే ఉంటున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు త్రీటౌన్ ఏరియాలో ఉన్న వీరిని పోలీసులు గుర్తించి స్టేషన్‌కు తరలించారు.






# మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయతీలుగా మార్చాలి

**-పనులు లేక పస్తులుంటున్న పేద ప్రజలు**

**-మున్సిపాలిటీలో పాలన, అభివృద్ధి అస్తవ్యస్థంగా మారింది**

**-అసెంబ్లీలో మాట్లాడిన పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి15 :*
పినపాక నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం కావడంతో మణుగూరు మున్సిపాలిటీలో ఎన్నికలు లేక పాలన, అభివృద్ధి అస్తవ్యస్థంగా మారిందని, మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయతీలుగా మార్చాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం అసెంబ్లీలో మాట్లాడారు. మణుగూరు మున్సిపాలిటీలోని గ్రామాల రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుపేద ప్రజలు జీవనోపాధి కోల్పోతున్నారని, ఉపాధిహామీ పనులు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మున్సిపాలిటీలోని మారుమూల గ్రామాలు అన్నారం, కమలాపురం, చిన్నరావిగూడెం, కుంకుడుచెట్ల గుంపు గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని కోరారు. మణుగూరు మున్సిపాలిటీలో మారుమూల గ్రామాల అభివృద్ధి కుంటుపడిపోయిందని, కనీసం గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, పనులు లేక గ్రామాల ప్రజలు పస్తులు ఉంటున్నారని నిరుపేదలకు ఉపాధి దారి చూపాలని అన్నారు. 2005కు పూర్వం మణుగూరు మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్నదని అన్నారు. మున్సిపాలిటీగా మారిన తర్వాత కొందరూ కోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలు జరగకా 19 సంవత్సరాలు దాటిందన్నారు. దీంతో పాలన, అభివృద్ధి అస్తవ్యస్థంగా మారి మున్సిపాలిటీలో విలీనం అయిన 13 గ్రామాల పేదలు, వ్యవసాయ కూలీలు, ఖాళీ సమయాల్లో



రైతులకు గ్రామీణ ఉపాధి హామీ పనులు అమలు జరగక జీవనోపాధిలేక పస్తులు ఉంటున్నారని అన్నారు. ఇంటిపన్నులు, నీటీ పన్నుల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలోనూ అప్పటి గవర్నర్‌కు 13 గ్రామాలను నాలుగు గ్రామ పంచాయతీలుగా మార్చాలని విన్నవించినప్పటికీ సమస్య పరిష్కరానికి నోచుకోలేదని అన్నారు. గిరిజనుల, వ్యవసాయ కూలీలు అధికంగా జీవించే ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలోని మణుగూరు పట్టణ ప్రజల జీవన విధానాలను, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అన్నారం, కమలాపురం, చిన్నరావి గూడెం, కుంకుడుచెట్ల గుంపు గ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాలని అన్నారు. మొదటి సారిగా అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడే అవకాశం కల్పించిన స్పీకర్‌కు, సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## మదర్సాకు శంకుస్థాపన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 :*



మణుగూరు మండలం మదీనతనగర్‌లోని మక్కా మస్జిద్ ప్రాంగాణంలో బుధవారం మదర్సా నిర్మాణం కోసం శంకుస్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం మణుగూరు దారుల్ ఉలూమ్ ఆధ్వర్యంలో హజ్రత్ మౌలానా, మహ్మద్ సయిద్ అహమ్మద్ సహెబ్ ఖురేషి అధ్యక్షతన జరిగిన ఇస్లాం దార్మిక సభలో వక్తలు అబ్దుల్ వాహబ్‌సాహెబ్, లబుబకర్ జాబిర్ సాహెబ్ మాట్లాడారు. చిన్నారులు చెవు అలవాట్లకు దూరంగా మంచి విద్యా బుద్ధులు నేర్పించుటకుగాను మదర్సా నిర్మాణం చేయడం శుభపరిణామం అన్నారు. ముస్లీం సోదరులందరూ తమ పిల్లలను మదర్సాకు పంపాలన్నారు. పవిత్ర ఖురాన్‌లో పొందుపర్చిన నియమ నింబంధనలు చిన్నతనం నుంచి విద్యార్థులు నేర్చుకుంటారని అన్నారు. సమాజంలో సత్ప్రవర్తనతో ఎలా మెలగాలో మదర్సాలో నేర్పించడం జరుగుతుందని అన్నారు. తొలుత ద్వియ ఖురాన్ కంఠస్థం పరిపూర్ణంగా పూర్తి చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మౌలానా అబ్బాస్ సత్తాం సాహెబ్, కరీం సాహెబ్, ఇనాయతుల్లా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**-సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి**

**-పినపాక బీజేపీ అసెంబ్లీ ప్రవాస్‌లో ముస్కు శ్రీనివాసరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 :*
ప్రతి ఇంటికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేరవేసి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త పనిచేయాలని ఆపార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన గురువారం మణుగూరులో నిర్వహించిన పినపాక నియోజకవర్గ బీజేపీ అసెంబ్లీ ప్రవాస్‌లో పాల్గొని మాట్లాడారు. చేతివృతుల వారికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని నియోజకవర్గంలో అర్హులైన వారి అందరితో అప్లై చేయించాలని అన్నారు. ఈనెల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు జంపన సీతారామరాజు, తాటిపాముల ఐలయ్య, పున్నం భిక్షపతి, ఈసాల వెంకటేశ్వర్లు, ముత్యాల వెంకటేశ్వర్లు, చిర్రా సరస్వతి, లింగపల్లి రమేష్, కుంజా రామకృష్ణ, కట్టా భిక్షపతి, జి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ బల్లలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 :*
మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు పుట్టిన రోజు సందర్భంగా తన తల్లి దండ్రుల జ్ఞాపకార్థం రూ. 18వేల విలువగల సిమెంట్ బల్లలు మీసేవా కేంద్రం, మణుగూరు మున్సిపాలిటీ సుందరయ్య నగర్ ప్రధాన కూడలిలో స్కూల్ పిల్లల బస్సుల కొరకు వేచి ఉండే ప్రదేశాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు గాజుల కోటేశ్వరరావు, సెక్రటరీ మీరా హుస్సేన్, పీఆర్‌సీ గాజుల రమేష్‌కుమార్, కోశాధికారి అడబాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఎంపీ సీట్ గిరిజన తెగకు ఇవ్వాలి

**ఆదివాసీలను విస్మరిస్తున్న కాంగ్రెస్**

**మాజీ ఎమ్మెల్యే చందా లింగయ్య దొర**

*కరకగూడెం,ప్రభాతవార్త:*
కరకగూడెం మండల పరిధిలోని చిరుమళ్ల గ్రామంలోని చందాలింగయ్య దొర నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మేరకు చందా లింగయ్య దొర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీలను విస్మరిస్తోందని, ఆదిలాబాద్, మహబూబాబాద్, రెండు పార్లమెంటు నియోజకవర్గాలను ప్రత్యేకంగా ఆదివాసీలకు కేట్ఠాయించిదని గత 3 పర్యాయాలుగా మాహబూబాబా పార్లమెంటరీ



నియోజక వర్గంలో కాంగ్రెస్‌పార్టీ లంబాడా తెగకు చెందినవారికి కేటాయించిందని, ఆదివాసీలకు కేటాయించిన స్థానాల్లో వలస వచ్చిన లంబాడతెగకు ఇవ్వడమేమిటని ఆయన మండిపడ్డారు, తాను గత 40 ఏళ్లుగా రాజకీయ అనుభవముందని కాంగ్రెస్‌పార్టీలో ఉంటు అనేక వడదొడుకులను ఎదుర్కొంటువచ్చానని గిరిజనుల్లో విద్యావంతుడను, సీనియర్‌నేతనని తనుకు అసిస్టెంట్ కలెక్టర్‌గా అవకాశం వచ్చినప్పటికీ ప్రజాసేవ చేయాలనే తపనతో ఉద్యోగాన్ని కూడా వదిలేసిన కొంతమంది స్వార్థ రాజకీయంవల్ల ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందని, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని ఆదివాసీఅభ్యర్థి గెలుపు సునాయాసం అవుతుందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీస్థానానికి గిరిజనతెగకు చెందినవారు బరిలో ఉంటారని న్యాయబద్ధంగా గిరిజనులకు రావాల్సిన ఎంపీ స్థానాన్ని తమకే కేటాయించాలని ఈ విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానం దృష్టి సారించాలని టికెట్ కేటాయింపులో ఆచీతూచి నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.

# బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో యామినికి బ్లాక్ బెల్ట్ ఫస్టు డాన్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 15 :*
ఇటీవల హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో మణుగూరుకు చెందిన జక్కుల యామినికి బ్లాక్ బెల్ట్ ఫస్టు డాన్‌గా నిలిచింది. ఈ కార్యక్రమంలో ది కరాటే లెజెండ్,ప్రముఖ సినిమా హీరో సుమన్ చేతుల మీదుగా యామిని బ్లాక్ బెల్ట్‌ను అందుకుంది. ఈ సందర్భంగా యామినికి కరాటే అకాడమి ఫౌండర్, మాస్టర్ కేవశ్ గౌడ్, కరాటే మాస్టర్



పద్మ తదితరులు అభినందనలు తెలిపారు.

# దేశవ్యాప్త సమ్మెలో కార్మిక లోకం పాల్గొనాలి

**సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్న, సిపిఐ మండల కార్యదర్శి రామచంద్రరాజు**

*పినపాక, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ నేడు జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో మండలంలోని కార్మిక సంఘాల భారీసంఖ్యలో పాల్గొనాలని వామపక్ష నాయకులు కోరారు. మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో గురువారం సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులతో కలిసి



సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి పద్మనాభ రాజు, సిపిఎం మండల కార్యదర్శి నిమ్మల వెంకన్నలు మాట్లాడుతూ నేడు జరిగే సమ్మెలో కార్మికుల సమస్యలు పరిష్కారమయ్యే దిశగా కార్మికులందరూ ఒక్కటిగా కలిసి సత్తా చాటాలని, దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది పదేండ్లలో కార్మికుల, రైతుల, సామాన్యులపై భారాలు మరింత పెరిగాయన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని 12 గంటల పనివిధానం అమలు చేస్తుందన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మనోహారా చారి, పత్తిపాటి నాగేశ్వరరావు, వెంకటాచారి, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్, కెవిపిఎస్ మండలాధ్యక్షులు పూస వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కురసం లక్ష్మయ్య, సిఐటియు మండల నాయకులు దడిగల సత్యనారాయణ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.




# పోటీ పరీక్షలతోనే విద్యార్థుల్లోని నైపుణ్యత బయటపడుతుంది




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** పోటీ పరీక్షలతోనే విద్యార్థుల్లోని నైపుణ్యత బయటపడుతుందని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పది విద్యార్థులకు మండలస్థాయి టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజరైన ఛైర్మెన్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు ముందు విద్యార్థులకు నిర్వహించే ఈ పోటీ పరీక్షల వల్ల విద్యార్థులకు పరీక్షలపై భయం పోతుందన్నారు. కేవలం పాఠశాలల్లోని తోటి విద్యార్థులతో పోటి పడటం కాకుండా ఇతర పాఠశాలల విద్యార్థులతో పోటీ పడి తమ టాలెంట్‌ను నిరూపించుకునేందుకు దోహదపడుతుందని అన్నారు. రానున్న పది వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్దం కావాలని భట్టీ విధానానికి స్వస్తి చెప్పి పాఠ్యాంశంలోని విషయాన్ని అవగతం చేసుకుని జవాబులు రాయాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. విద్య అంటే అనాసక్తిని కనబరిచే విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తూ చదువుపై ఆసక్తిని కనబరిచేలే తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శిని పాఠశాల డైరెక్టర్ ఆర్వపల్లి రాధాకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్‌గౌడ్, పలుపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి భారత్ బంద్‌ను జయప్రదం చేయండి



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కార్మిక వ్యతిరేక విద్యానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైకరికి నిరసనగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న భారత్ బంద్‌లో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలని ఇఫ్టూ నాయకులు యాకూబ్‌షావళి, సిపిఐ నాయకులు నభి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్మికుల మస్టర్ అడ్డావద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్న మోదీ పాలనకు నిరసనగా భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల కనీస వేతనం, కార్మికుల హక్కుల కుదింపు తదితర అనేక సమస్యలపై ఈబంద్‌ను తలపెట్టినట్లు తెలిపారు. నేటి బంద్‌తో మోదీ ప్రభుత్వం దిగావచ్చేలా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సాయనపల్లి నుండి వీరాపురం వరకు గుంతల పూడ్చివేత



**గుండాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** సాయనపల్లి నుండి వీరాపురం వరకు రహదారి పూర్తిగా గుంతలమయం కావడంతో పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు కృషితో గురువారం మరమ్మత్తు పనులను ప్రారంభించారు. రహదారిపై పడ్డ గుంతలతో వాహన చోదకులు ఇబ్బందులకు గురౌతున్నారని ఎంఎల్ఏకు మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు విన్న వించుకోవడంతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికార్లకు ఆదేశించారు సుమారు 6 లక్షల రూపాయల నిధులను మంజూరి ఇవ్వడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, పియసనఆర్-పివిఆర్ యవసేన మండల కోఆరిడ్డినేటర్ ఖదీర్, కృష్ణారావు, పూనెం సమ్మయ్య, పెంబోయిన ముత్తయ్య, రమేశ్, దార అశోక్, ఇస్రార్, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## కోయ్యగూడెం ఓసీ పబ్లిక్ హియరింగ్‌లో జిల్లా కలెక్టర్



**ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రబాతవార్త15:** ఇల్లందు ఏరియా కు సంబందించిన టేకులపల్లి మండలంలోని కోయ్యగూడెం ఓసీ3కి సంబధించి సింగరేణి యాజమాన్యం స్ధానిక జీఎం జాన్ ఆనందర్ అధ్యక్షతన నిర్వహించిన పబ్లిక్ హియరింగ్‌లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా పాల్గొన్నారు. ఈ సందర్భంగ ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను పూర్తిగా విని స్వీకరించారు. ప్రజలకు ఇబ్బందులకు కలగకుండా చూస్తామన్నారు. ఇల్లందు ఏరియా మనుగడకుదోహంద చేసే ఈ ప్రాజెక్టుకు స్ధానిక ప్రజల సహకారం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో స్ధానిక ప్రజలు, సింగరేణి అధికారులు, రాజకీయనాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 285వ సేవాలాల్ జయంతి



**ఇల్లందు, రూరల్, ఫిబ్రవరి, ప్రబాతవార్త15:** మండలంలోని ఒడ్డుగూడెం పంచాయతీ పరిధలో లంబాడీల అరాధ్యదైమైన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ సేవాలాల చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బానోత్ నవీన్, బానోత్ రాందాస్‌ధరవాత్ చందియ, ఆశోక్, కొర్ర రమేష్ తదితరలు పాల్గొన్నారు. ఇల్లందు అర్బన్ సింగరేణి అధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ ఇల్లంద ఏరియా జీఎం జాన్ఆనంద్ సింగరేణిలో పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులందరికి సేవాల్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనాడు ప్రజల మేలుకోసం సేవాల్ ఆనేక పోరాటాలుచేశారని ఈ సందర్భంగ గుర్తి చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మధుబాబు, చిన్ని ప్రసాద్, నాయకులు జే వెంకటేశ్వర్లు, ధరియాసింగ్, లచ్చిరాము, రవి, రాములుమహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహబుబాద్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించండి : బిజేపి



**ఇల్లందు, అర్బన్, ఫిబ్రవరి, ప్రబాతవార్త15:** దేశ సంరక్షణ కోసం ప్రధాని మోదీ పాటుపడుతుంటే కాంగ్రెస్ దేశద్రోహలతో దేశంలో అలజడులు సృష్టించేందుకు కుట్ర చేస్తుందని బిజేపి రాష్ట్రకిషాన్ సంఘ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ, రైతులను అందుపెట్టుకోని కాంగ్రెస్ రాజకీయం చేస్తుందన్నారు. ఢీల్లిలో జరిగే రైతుల పోరాటంలో నిజమైన రైతులు లేరన్నారు. బిజేపి పాలనలో రైతులకుఅనే రైతాంగ సంక్షేమ సబ్సిడి పథకాలు అందించారన్నారు. రైతుల పండించే ప్రతిపంటకు గిట్టుబాటు ధర పెరగటం కలిపించటం జరిగిందన్నారు. రైతులకుఅవసరమైన అన్ని ఎరువులు, విత్తనాలు సబ్సిడి ధరలకు అందించామన్నారు. ఇంత చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పేరిట కుట్ర రాజకీయం చేస్తుందన్నారు. దీన్ని ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలా ఉండాగా త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మహబుబాద్ నుంచి పోటీ చేసే బిజేపి అభ్యర్థినిగెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు సోమసుందర్, గోపి, మహేస్, మాధవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఆరాధ్యదైవం



**ఇల్లెందు, ప్రభాతవార్త:** సద్దురు సంతుసేవాలాల్ మహారాజ్ బంజారాలకు ఆరాధ్యధైవమని ఇల్లెందు సింగరేణి ఏరియా జీఎం జాన్. ఆనంద్ అన్నారు. స్థానిక జీఎం కార్యాలయంలో గురువారం సంతుసేవాలాల్ జయంతి సందర్భంగా ఉద్యోగులకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతుసేవాలాల్ మహారాజ్ హిందూ ధర్మం గొప్పతనం బంజారాలకు తెలిపేందుకు జన్మించిన మహానుబావుడని అన్నారు. ప్రజల మేలుకోసం అనేక ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, చిన్ని ప్రసాద్, ఆతినిధ్యసంఘం ప్రతినిధి జె. వెంకటేశ్వర్లు, గిరిజన ఉద్యోగులు దరియా, లచ్చిరాం, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# అంబాజర్‌లోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించండి : టీడీపీ



**ఇల్లందు, అర్బన్ , ఫిబ్రవరి, ప్రబాతవార్త15:** పట్టంలోని ప్రధాన వ్యాపార బజారుగా ఉన్న అంబజార్‌లో రోజు రోజు ట్రాఫిక్ పెరిగిపోతుందని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందలకు గురైతున్నట్లు

టీడీపీ నియోజకవర్గ కోర్డినేటర్ ముద్రగ వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ, అన్ని రకాల వ్యాపార సముదాయలకు నిలయమైనీ ఈ బజారు ఇరుకుగా ఉందని, రోజుల వందల కోద్ది వాహనాలు, వేలాది మంది ప్రజలు అనేక అవసరాల నిమిత్తం ఇక్కడికి వచ్చి వెలుతుంటారన్నారు. ఈ క్రమంలో వాహనాల రాకపోకలకు, ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. దీనికి తోడు దుకాణదారుల వాహనాలు సైతం వారి దుకాణాల ఎదుటనిలపటం చేత ఇబ్బంది తలెత్తుందన్నారు. దీని దృశ్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని పోలీసు అధికారులను కోరారు.

# బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్

దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

బంజారాల ఆరాధ్యదైవం, బంజారాల హక్కులకోసం పోరాడిన ప్రధాన యోధుడు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు మండలంలోని నాగుపల్లి గ్రామంలో వైభవంగా జరుపుకున్నారు. ముందుగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ బంజారాల ఉనికిని దేశానికి చాలిచెప్పిన మహామేధావి సేవాలాల్ ఒక్కరే అన్నారు. ఆనాడు సేవాలాల్ చేసిన హక్కుల పోరాట ఫలితమే నేడు బంజారాలకు కల్పిస్తున్న రిజర్వేషన్ల సౌకర్యం అన్నారు. ఇతర మతస్థులు బంజారాలపై ఎన్నో విధాలుగా



అరాచకాలు చేసినప్పటికీ సమయస్ఫూర్తితో వాటిని ఎదురించి తమ జాతి కోసం, వారి పురోభివృద్ధికోసం అహర్నిశలు శ్రమించిన పోరాట ధీరుడు సంతు సేవాలాల్ మహరాజ్ కాదా అని అన్నారు. బంజారాలు నేటి తరంలో సేవాలాల్ అంటే తెలియడం లేదని ,సేవాలాల్ గురించి సీనియర్ బంజారాలు నేటి యువతకు తెలియజేయాల్సి అవసరం ఉందన్నారు. రిజర్వేషన్లకోసం, పార్టీ టిక్కెట్ల కోసం బంజారాలు రోడ్డెక్కే వారు కాదని, తమ జాతి భవిష్యత్తుకోసం నేటితరానికి బంగారు బాటలు వేయడం కోసం ప్రతి ఒక్కరూ సేవాలాల్ మాదిరిగా ఉద్యమించాలని కోరారు. బంజారాల ప్రతి ఇంట్లో సేవాలాల్ మహరాజ్ చిత్రపటం ఉండాలని, దానికి ప్రతిరోజు పూజలు చేయాలన్నారు. కార్యక్రమంలో వివిద గ్రామాలనుండి విచ్చేసిన బంజారాలు ,మహిళలు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కాంగ్రెస్ నాయకుల వితరణ



దమ్మపేట రూరల్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

మండల పరిదిలోని క్రొత్తచీపురుగూడెం గ్రామంలో బుధవారం ఓ నిరుపేద గిరిజనుడి ఇల్లు ప్రమాదవశాత్తు కాలిబూడిదైన సంఘటన తెలుసుకొని మందలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు పర్వతనేని ప్రసాద్ ,తన అనుచర మిత్రులు గురువారం స్పందించారు. బాధితుడు పొట్టా ప్రసాద్ ఇంటికి వెళ్ళి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పంట సాగుకు తీసుకువచ్చిన ఎరువుల బస్తాలు పూర్తిగా కాలిపోయాయని, అలాగే ఇంట్లో నిత్యవసరాలు, బియ్యం మొత్తం పనికి రాకుండా పోవడంతో నాయకులు చలించిపోయారు. ఆర్ధికంగా తమవంతుగా కొంత ఆర్ధికసహాయాన్ని అందించారు. అంతేగాక కాంగ్రెస్ పాలనలో వచ్చే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటిసారిగా భాదితుడి పేరునే ఖరారు చేయించి ,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేపిస్తామని, ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్ఏ జారె ఆదినారాయణ దృష్టికి తీసుకువెళ్ళి, తద్వారా గృహనిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో ఎంఎల్ఏ ద్వారా మంజూరు చేయించడానికి కృషి చేస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పూనెం వెంకటేశ్వరరావు, సుగాని శ్రీధర్‌బాబు,బాలరాజుగూడెం మాజీ సర్పంచ్ కుర్స ం శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా,చీదర శ్రీను ,కొండా తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి



అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో సంత్‌సేవాలాల్ 285వ జయంతి వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉపాధ్యాయుడు హరిబాబు ఇంటి వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బంజారా సోదరులు పాల్గొని సేవాలాల్ చిత్రానికి పూలమాల వేసి భోగ్ భండారో నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యమ్రంలో ఉపాధ్యాయులు రాందాస్, రమేష్, కృష్ణ, వెంకటేశ్వరావు, చిట్టిబాబు, సైదులు, హుస్సేన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేడు నిర్వహించబడుతున్న దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు రొయ్యల కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల, ఇతర సమస్యలపై, కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా జరిగే బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇచ్చి నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

## 18న ఇంటర్ గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష

దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గిరిజన గురుకుల ఇంటర్ ప్రవేశ పరీక్ష ఈనెల 18న జరుగుతుందని అంకంపాలెం కళాశాల ప్రిన్సిపాల్ బి డేవిడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం 10వ తరగతి చదువున్న విద్యార్థులకు అంకంపాలెం కళాశాల ఆవరణలో ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 1గంట వరకూ ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున విద్యార్థిని, విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు మరువలేనివి



చొప్పదండి ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీలలో పారిశుధ్య కార్మికులుగా సేవలను అందిస్తున్న వారి సేవలు మరువలేనివని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు గ్రామ ప్రత్యేకాధికారి మండల తహసీల్దార్ జక్కని నరేందర్ అద్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అథితిగా హజరై మాట్లాడారు. ఈ సందర్బంగా పారిశుద్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి ఎండి మెహతాబ్, పల్లెదవాఖాన డాక్టర్, అంగన్‌వాడి టీచర్ స్వరూప, శ్రీ వెంకటేశ్వర సేవాసమితిఅద్యక్షులు గాండ్ల సతీష్, మాజీ ఆదర్శ రైతు జయంత్‌రావు, డీలర్ వనజ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి, పారిశుద్య కార్మికులు, గ్రామ పంచాయితి సిబ్బంది పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.




## ముష్టిబండలో ఉడతనేని 32వ వర్ధంతి



దమ్మపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

అమరజీవి కామ్రేడ్ ఉడతనేని వెంకట్రావు 32వ వర్ధంతిని మండల పరిధిలోని ముష్టిబండలో గురువారం సిపిఎం పార్టీ మండల, గ్రామ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కమిటి సభ్యులు దొడ్డా లక్ష్మినారాయణ అదక్షతన స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను పార్టీ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు ఎగురవేశారు. చిత్రపటానికి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎదుగుదలకు ఈ ప్రాంతంలో ఆయన ఎనలేని కృషిచేశారని అన్నారు. నిరుపేదల సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు చేసి పార్టీజెండాను వదలని మహనీయుడని పేర్కొన్నారు. ఆనాటి పెత్తం దారులు భూస్వాములు ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరపున ఆయన అనే పోరాటాలు చేసిన ఆదర్శజీవి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు రావు గంగాధర్‌రావు, కూకలకుంట చిట్యారావు, సత్యనారాయణ, చందా సుబ్బారావు, కొలికపోగు జగపతిరావు, జగన్నాధపు శ్రీనివాసరావు, చీకటి లక్ష్మినారాయణ, లచ్చన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని గర్భిణీకి ఫ్రీ డెలివరీ చేసిన వైద్యులు



అశ్వారావుపేట అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:

మతిస్థిమితం లేని ఓ గర్భిణీకి స్థానిక కమ్యునిటి హెల్త్ సెంటర్‌లోని వైద్యులు ఫ్రీ డెలీవరి చేసి మానవతా దృక్పదాన్ని చాటుకున్నారు. పట్టణంలోని తూర్పుబజార్‌కు చెందిన రొయ్యల పుష్పావతికి పురిటినొప్పులు వస్తున్న నేపథ్యంలో ఆమెను తీసుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తల్లి తీసుకువచ్చింది. ఈ క్రమంలో పరీక్షలు చేసిన వైద్యులు కాన్పు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. అయితే మతిస్థిమితం లేని ఆ మహిళ వైద్యులకు సహకరించక పోవడంతో వైద్యులు, సిబ్బంది కలిసి గర్భిణీకి నచ్చజెప్పి ఫ్రీ డెలివరీ చేశారు. కాగా ఆ మహిళ పండంటి మగబిడ్డకు జన్మనివ్వగా తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారు. మానవతా దృక్పదంతో ఫ్రీ డెలివరీ చేసిన వైద్యశాల సూపరింట్‌డెంట్ విజయ్‌కుమార్, ఆర్ఎం కృష్ణకాంత్, నరు ్సలు ప్రమీణ, రాణి, జలానీ ఇతర సిబ్బందిని జిల్లా వైద్యాధికారి రవిబాబు అభినందించారు.

# ఆదారాలు విస్మరించవద్దు,,,, సాంప్రదాయాలు గౌరవించాలి...





బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

**కారేపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

అనాధిగా వస్తున్న మన ఆదారాలను విస్మరించవద్దని... ఇదే క్రమంలో సాంప్రదాయాలను కూడా గౌరవించనప్పుడే ప్రజాధరణ లభిస్తుందని కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు గురువారం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని లంబాడీల సంస్కృతిక పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ.... సంత్ సేవాలాల్ మహా రాజ్‌ను లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని, ఆయన జయంతిని పండుగల జరుపుకోవాలని అన్నారు. బంజార జాతి ఔన్న త్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్దాంతానికి పునాదులు వేసి, సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని, లంబాడీలకు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంలో నిలువెత్తు నిదర్శనం. సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. అనంతరం జడ్పీటీసీ జగన్ నాయక్ మాట్లాడుతూ.... గిరిజనులకు చైతన్యం కలిగించి, వారికి దవ, దిశను చూపి హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను తెలియ జేయడానికి సేవాలాల్ మహారాజ్ జన్మించారని తెలిపారు. 1789 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా సేవాఘడ్ రాంజీనాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారని, జగదాంబ మాతనే తన మార్గదర్శకురాలిగా, గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్నమైయ్యారన్నారు. రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు బంజరాలు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే వారని, క్రమంలో బ్రిటిష్ ముస్లీం పాలకుల మత ప్రచారంతో బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైందని తెలిపారు. అలాంటి పరిస్థితులలో బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి సేవాలాల్ విధానాలు ఆచరించే బంజారాల జాతికి ఆయన దార్శనికుడు అని ఆయన బోధనల ద్వారా బంజారా జాతి నడుచుకుందని సూచించారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్దతిగా మార్చిన మహానుభావుడు సేవాలాల్ అని కొనియాడారు. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత దేశంలోని దాదాపు రూ. 10కోట్లకు పైగా బంజరాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని, సేవాలాల్ మహారాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. అదే విధంగా దర్మ ప్రచారం, ఆర్ధిక సంస్కరణలు, మత మార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం మొదలైనవి ముఖ్యమైనవి అని, అహింస మహా పాపమని, మద్యం, దూపానం శాపమని హితవు పలికాడు. తన గొప్పతనాన్ని తెలిపారు. తరతరాలుగా జాతి వివక్షకు గురవుతూ ఆర్ధిక, సామాజిక, రాజకీయ అభివృద్ధిలో వెనుకుండి ఉన్న లంబాడీలను అభివృద్ధి చేయాల్సి న అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడు ఐలయ్య, వాంకుడోత్ గోపాల్‌నాయక్, బానోతు హీరాలాల్ నాయక్, కీలోదు రాములునాయక్, అజ్మీర బిచ్చనాయక్, గుగులోత్ భీముడు నాయక్, లైన్ నాయకులు బానోతు బాలు నాయక్, గుగులోతు వీరు నాయక్, మూడు మోహన్ చౌహన్, గుగులోతు రమేష్ నాయక్, ఆంగోతు రవి, ఇస్లావత్ రత్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వారు వ్యవధిలో 2 వరిగడ్డి వాములు దగ్ధం

### ఆందోళన చెందుతున్న రైతులు
### పెట్రోల్ పోసి తగలబెట్టారని రైతు ఆరోపణ
### మిస్టరీగా మారిన అగ్ని ప్రమాదాలు
### అగ్ని ప్రమాదంలో వరిగడ్డి దగ్ధం
### రూ. 80వేలు నష్టం



**కారేపల్లి,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

సింగరేని మండలం మాదారం గ్రామంలో వారం రోజుల వ్యవధిలో ఇరువురి రైతులకు సంబంధించి సుమారు రూ. 2లక్షలకు పైగా విలువ చేసే వరిగడ్డివాములు దగ్దమైయ్యాయి. ఈ నెల 7వ తేదీ రాత్రి 10గంటల సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ. లక్ష 25వేలు పైగా వాటిల్లిన వాటిని సంఘటన మరువక ముందే తిరిగి 14వ తేదీ రిత్రి అదే సమయంలో అప్పారావుకు చెందిన వరిగడ్డి వాము రూ. 80వేలు విలువ చేసేది అగ్ని ప్రమాదానికి ఆహుతి అయింది. బాధిత రైతు మాత్రం పెట్రోల్ పోసి అంటించారని భావిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఈ గ్రామంలో అగ్ని ప్రమాదాల సంఘటన మిస్టరీగా మారింది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.... సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన అప్పారావు వరిగడ్డి వాము అగ్ని ప్రమాదానికి గురి కావడంతో రూ. 80వేలకు పైగా నష్టం వాటిల్లింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... మాదారం గ్రామంలో నివసిస్తున్న పద్మాల అప్పారావు తన ఇంటి ఆవరణలో 6ఎకరాలకు చెందిన వరిగడ్డి వాము బుధవారం రాత్రి 10గంటల సమయంలో అగ్ని ప్రమాదానికి గురైంది. దీంతో ఒకేసారి మంటలు రావడంతో ఇంట్లోనే ఉన్న యజమాని అప్పారావు గమనించి బయటకు వచ్చారు. మంట ఒకేసారి వెలువడటంతో విద్యుత్ వైరు కాలిపోయింది. ఇరుగు పొరుగు వ్యక్తులు అప్రమత్తమై మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన వీలు కాలేదు. సకాలంలో గ్రామస్తులు స్పందించడంతో ప్రక్కనే ఉన్న గ్రామంలో గల పలు వాటర్ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా జరిగిన మంటలు ఆర్పలేదు. సమాచారం తెలుసుకున్న అగ్ని మాపక సిబ్బంది రాత్రి సమయంలో సంఘటన స్థలానికి చేరుకొని గురువారం ఉదయం మంటలను ఆర్పి వేశారు. రైతు అప్పారావు మాట్లాడుతూ.... తాను సాగు చేసిన 6ఎకరాల పొలంలో వరిగడ్డి వామి వేశామన్నారు. పెట్రోల్ పోసి తగలబెట్టారని అనుమానిస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి వరిగడ్డి వామిపై నుండి మంటలు వచ్చాయన్నారు.

## రైలు సమస్యలపై శ్రీధర్‌రెడ్డిని కలిసిన గ్రామస్తులు

### పునరుద్దరణకు హామీ

**కారేపల్లి,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**

కారేపల్లి రైల్వే స్టేషన్‌లోని పలు రైళ్ళు పునరుద్దరించాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డిని గురువారం గ్రామస్తులు కలిశారు. మండల కేంద్రమైన కారేపల్లికి వచ్చిన తరుణంలో పెద్దమ్మతల్లి ఆలయంలో గ్రామస్తులు శ్రీధర్‌రెడ్డితో మాట్లాడారు. ఈ సందర్బంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి గ్రామస్తులు తెలిపిన రైల్వే సమస్యలను తీసుకొని వెళ్లానని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా గ్రామస్తులు, విద్యార్ది సంఘాలు, ప్రజా సంఘాలు, తమ విన్నపాలను అందించాలని, వాటన్నింటిని కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళతానని పేర్కొన్నారు. అనంతరం పార్టీ నాయకులతో పలు అంశాలు గుర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో తురక నారాయణ, తురక రాంబాబు, తురక కోటేశ్వరరావు, పి పుల్లయ్య, పెరిన వెంకటేశ్వర్లు, నవీన్, టి రవి తదితరులు పాల్గొన్నారు.






## రేణుకాచౌదరికి ఘన సన్మానం

**వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**



కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకాచౌదరి రాజ్యసభ్యురాలిగా నామినేషన్ వేసేందుకు వెళుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో టిపిసిసి కార్యదర్శి ఎలక్షన్ క్యాంపియన్‌లో కోకన్వీనర్ కట్ల రంగారావు, వారి మిత్రబృందం ఘనంగా గజమాలతో సత్కరించారు. అనంతరం రేణుకాచౌదరి రాజ్యసభ సభ్యురాలిగా కాంగ్రేస్ పారీన అధిష్ఠానం నియమించినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల నాగరాజు, కట్ల సతోష్, నంద్రు నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, ఐఎన్‌టియుసి జిల్లా కార్యదర్శి పానెం భాస్కర్, ఐఎన్‌టియుసి మండల నాయకులు గుత్తికొండ వీరబాబు, కట్ల సాయి, షేక్ మోసిన్, అబ్బూరి కాంతయ్య, యామాల భాస్కర్, గున్నాల అను, వైరా మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ కంభంపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాల్ కమీషనర్‌గా సిహెచ్.వేణు

**వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:**



వైరా మున్సిపాల్ కమీషనర్‌గా హైదరాబాద్ జిహెచ్‌ఎంసిలో పనిచేస్తున్న సిహెచ్.వేణు మున్సిపాల్ కమీషన్ బదిలీల్లో భాగంగా వైరాకు బదిలీ అయ్యారు. వైరా మున్సిపాల్ కమీషనర్‌గా ఆయన బాధ్యతలను చేపట్టారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ వితరణ



**వైరా, ఫిబ్రవరి15,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలకు ఎటువంటి సహాయ సహకారాలైనా అందిస్తామని, ఎల్లవేళలా పాఠశాలకు అండగా ఉంటా మని ముందుకు రావడం పాఠశాల విద్యార్థుల ప్రార్థన, సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలకు అత్యంత ఉపయోగకరంగా ఉండే అత్యంత ఆధునిక మైక్‌సెట్‌ను అందించిన రాయపూడి వెంకటేష్ అభినంద నీయమని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ గవర్నర్ కాపా మురళీకృష్ణ గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన మైక్ వితరణ కార్య క్రమంలో పాల్గొని ధాతను అభినందించారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడే మైక్‌సెట్‌ను చక్కగా ఉపయోగించుకోవాలని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్ లగడపాటి ప్రభాకర్‌రావుల న్నారు. పాఠశాల ఉపాధ్యాయుడు వైరా నివాసి దొడ్డా వరప్రసాదరావు విజ్ఞప్తి మేరకు రాయపూడి బలరామకృష్ణమూర్తి జ్ఞాపకార్థం, రూ.10వేలకు మైక్ ఇస్తున్నా నని, విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తేవాలని లయన్స్‌క్లబ్ ఫాస్ట్ ట్రెజరర్ రాయపూడి వెంకటేష్ ఆకాం క్షించారు. పాఠశాలకు మైక్ ఇచ్చినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరావు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అవసరాలు తీర్చిన వారందరికి కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రావు, భాస్కర్‌రావు, వెంకటేశ్వరరావు, షఫి, మాధవరావు, రామకృష్ణ, దొడ్డా వరప్రసాదరావు, సీతారామారావు, నర్సింహారావు, పద్మావతి, నీలవేణి, కవిత, వంశీలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ నిర్లక్ష్యమే కొంప ముంచింది..





### – బల్లి పడ్డ ఆహారం తిన్న పిల్లలు...

**కల్లూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

బాలల ఆరోగ్య సంరక్షణ కోసం, పౌష్టికాహారం అందించి, పిల్లలకు విద్యాబుద్దులు నేర్పాల్సిన కొంత మంది అంగన్‌వాడీల నిర్లక్ష్యం పిల్లల పాలిట శాపంగా మారుతుందని గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడాల్సిన అంగన్‌వాడీలు, ఆయాలు విధులలో నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని అడిగే నాధుడే లేకపోవడంతో పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని అంటున్నారు. నిరంతరం సూపర్‌వైజర్, సిడిపిఓ పర్యవేక్షణ జరిపి ఎప్పటికప్పుడు పిల్లల సంరక్షణలో జాగ్రత్తలు తీసుకునేందుకు చర్యలు చేపట్టావల్సిందిగా అటువంటి పరిస్థితి మండలంలో కనిపించడం లేదనే చర్చ జోరుగా సాగుతుంది. నిర్లక్ష్యం నిజమే అన్నట్లుగా మండలంలో గురువారం కృష్ణయ్య బంజర గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బల్లి పడ్డ ఆహారం తిని ఇద్దరు చిన్నారులతో పాటు మరో ఇద్దరు అస్వస్థతకు గురై ఆందోళనతో ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు. అంగన్‌వాడీ కేంద్రంలో అన్నం తిన్న భూక్య గౌతమ్ (06), పసుపులేటి పావని (05) వీరితో పాటు ఆయా అంక్లి, భూక్య చిన్ని కృష్ణ ఆహారం తినడంతో ఏమైనా జరుగుతుందేమోనని హుటాహుటీన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చికిత్స పొందారు. అన్నంలో బల్లి పడిన విషయాన్ని గమనించని సిబ్బంది పిల్లలకు ఆహారం అందించి, ఆ తరువాత తినే క్రమంలో అన్నంలో బల్లి పడిన విషయాన్ని గమనించారు. అప్పటికే చిన్నారులు కడుపు నొప్పితో బాధపడుతూ ఉండటంతో ఆసుపత్రికి తరలించగా ప్రాథమిక చికిత్స అందించిన ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ డి. అఖిల చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రమాదం ఏమిలేదని తెలిపారు. పిల్లలు సురక్షితంగా ఉన్నారు కాబట్టి ఏమీ జరగకపోవడంతో సంతోషమే కాని, ఏదైనా జరిగి ఉంటే పరిస్థితి ఏంటీ? జరిగిన తప్పిదాన్ని తిరిగి తీసుకురాగలరా..? తప్పును సరిచేయగలరా..? ఏది ఏమైనా అంగన్‌వాడీలా నిర్లక్ష్యమే కొంప ముంచింది. అభం, శుభం తెలియని పిల్లల జీవితాలతో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్న అంగన్‌వాడీ సిబ్బందిపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉందని అంటున్నారు. ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే...

### చర్యలు తీసుకోవాలి...

కిష్టయ్య బంజర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కలుషిత ఆహారం విషయంలో సంబంధిత ఆయా అంగన్‌వాడీ కేంద్రం టీచర్ నిర్లక్ష్యం పర్యవేక్షణ లోపంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్, సిడిపిఓలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అసెంబ్లీలో సత్తుపల్లి వాణి వినిపించిన ఎమ్మెల్యే డా. రాఘమయి

### సింగరేణి ప్రభావిత గ్రామాలను అభివృద్ధి చేయండి

### సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయండి

**సత్తుపల్లి,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం తొలిసారిగా నియోజకవర్గంలోని సమస్యలపై ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ తన వాణి వినిపించారు. సత్తుపల్లిలో సింగరేణి గనులు ద్వారా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆధాయాలు సమకూరుతున్నప్పటికీ ప్రభావిత గ్రామాల్లోని ప్రజల సౌకార్యాల గురించి గత ప్రభుత్వం పట్టించుకోలేదని ఎమ్మెల్యే రాఘమయి సభ దృష్టికి తీసుకొచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గానికి ఎంతో చరిత్ర ఉందని, ఈ నియోజకవర్గం నుండి గెలిచిన పూజ్యులు, పెద్దలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆయన తనయులు జలగం ప్రసాద్‌రావు, వెంకట్రావు ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు ఈ నియోజకవర్గం నుండి గెలుపొంది ఎంతో అభివృద్ధి చేసి ఈ నియోకవర్గానికి పేరు తెచ్చి పెట్టారని ఆమె అన్నారు. ఆనాటి అభివృద్ధి తప్ప పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అంటూ ఏమీ లేదని ఆమె దుయ్యపట్టారు. సత్తుపల్లిలో సింగరేణి గనులు ఉన్నప్పటికి 80 శాతం సా నికులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాల్సి ఉండగా, నిరుద్యోగులకు అవకాశం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాదరని అదే విధంగా సింగరేణి ప్రభావం



మూలంగా ప్రభావిత గ్రామమైన కిష్టారం, అంబేద్కర్ కాలనీలో బొగ్గు లోడింగ్ సమయంలో దుమ్ము, దూలి విపరీతంగా రావడంతో ప్రజలకు ఊపిరి తిత్తుల వ్యాధులు వంటివి సోకి గతంలో ఎంతో మంది మృత్యువాతకు గురయ్యారని, ప్రజల సౌకర్యార్ధం సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని, సభాపతి దృష్టికి ఎమ్మెల్యే రాఘమయి తీసుకెళ్లారు. సింగరేణి ప్రభావం వల్ల ఇబ్బందులు పడుతున్నటువంటి కిష్టారం ప్రాంత ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి పునరావాసం కల్పించాలని, గ్రామస్థులు గత కొంత కాలం నుండి ఇబ్బందులు పడుకుంటూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా వారికి వేరే చోట ఇళ్లు నిర్మించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కల్పించాలని ఎమ్మెల్యే రాఘమయి సభ దృష్టికి తీసుకొచ్చారు.

# సమ్మె జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ

**పెనుబల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

దేశ వ్యాప్తంగా జరగనున్న సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ గురువారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాయం తిరుపతిరావు, సిపిఐ జిల్లా నాయకులు కొమ్మినేని సుధాకర్ మాట్లాడుతూ కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ వైఖరితో అంబానీ, ఆదానీల వంటి వారికి ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌక చేస్తూ, మధ్య తరగతి ప్రజలు, పేదలను మరింత ఆర్ధిక ఇబ్బందుల్లో నడుస్తున్నారన్న 44 కార్మిక చట్టాల గురించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్పు చేస్తున్నారని, ఇది కార్మికులకు గొడ్డలి పెట్టువంటిది అన్నారు. గ్రామీణ ప్రాంత వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామి చట్టం ద్వారా పని దొరుకుతుందని, దాన్ని కూడా కుదించి వ్యవసాయ కూలీలకు తీరని నష్టం చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం స్వామినాథన్ కమీషన్ సిఫార్సు మేరకు రూ. 600లు కల్పించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. న్యూడెమోక్రసీ నాయకులు బీరెల్లి లాజరు, సిఐటియు నాయకులు చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు, మద్దెల ఏసోబు, కాంగ్రెస్ నాయకులు మేకతొట్టి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త

## సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబు

### కలెక్టర్ గౌతమ్‌ను కలిసిన కమిషనర్



**సత్తుపల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్‌గా రవిబాబును ప్రభుత్వం నియమించడంతో గురువారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన కమిషనర్ కోడూరి సుజాత కామారెడ్డి కమిషనర్‌గా బదిలీ అయ్యారు. గురువారం ఆమె ఇక్కడ నుండి రిలీవ్ అవ్వడంతో హైదరాబాదులో మెప్మా పీడితో పని చేస్తూ కమిషనర్‌గా వచ్చిన రవిబాబు విధులలో చేరారు. అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ను మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## గర్భిణీకు వైద్య పరీక్షలు

**తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



తల్లాడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నూతనకల్, మిట్టపల్లి గ్రామాల పరిధిలోని గర్భిణీ స్త్రీలకు గురువారం నూతనకల్ పాఠశాల నందు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాటా డుతూ గర్భిణీ స్త్రీలు గర్భస్థ సమయంలో మంచి పోషక ఆహారం తీసు కోవడం వలన తల్లికి, బిడ్డకి ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవన్నారు. గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రలో కాన్పు చేయించుకున్నట్లయితే వారందరికీ నార్మల్ డెలివరీ చేసి, ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు సీహెచ్. భాస్కర్, పెద్ద పుల్లయ్య, మేరమ్మ, భద్రమ్మ, రాజశ్రీ, అన్నపూర్ణ, శిరీష, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు త్వరితగతిన ఆధార్‌కార్డును బ్యాంక్‌కి అనుసంధానం చేసుకోండి

**తల్లాడ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**



తల్లాడ మండల పరిధిలో పిఎం కిసాన్ ఈకెవైసీ చేసుకోవాల్సిన రైతులు త్వరితగతిన తమ ఆధార్ కార్డును బ్యాంక్‌కి అనుసంధానం చేసుకోవాలని సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు యు. నరసింహారావు సూచించారు. గురువారం ఆయన మండల పరిధిలోని పలు గ్రామాలను సందర్శించి 231 మంది రైతులు ఈకేవైసీ, 248 మంది రైతులు ఆధార్‌ని బ్యాంక్‌కి అనుసంధానం చేసుకోవాల్సిన వారు మిగిలిన ఉన్నారని వారు త్వరితగతిన సంబంధిత ఏఈఓలను లేదా సిఎస్‌సి సెంటర్ల వద్ద పూర్తిచేసుకుని పిఎం కిసాన్ లబ్ది పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి. తదితరులు పాల్గొన్నారు.

# వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొన్న రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మేకల మల్లిబాబు

**కామేపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండలంలో గురువారం జరిగిన వివిధ శుభ కార్యక్రమాలు, దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బాసిత్‌నగర్ గ్రామానికి చెందిన బానోత్ శంకర్, జ్యోతిల కుమార్తె యశ్వంతి, సురేష్, లాల్యతండాకు చెందిన భూక్యా బిచ్చాలు, లక్ష్మిల కుమారుడు రాంకుమార్, శ్వేతల, కొమమంచికి చెందిన దోతి నాగేంద్ర, ఉపేంద్రమ్మల కుమారుడు యాకూబ్ యాదవ్, మహేశ్వరిల వివాహ శుభ కార్యక్రమంలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. మద్దులపల్లి, అబ్బాస్‌పురం గ్రామాలలో దశదినకర్మలలో పాల్గొని మృతుల బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గింజల నర్సిరెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, యువజన కాంగ్రెస్



మండల అధ్యక్షులు దేవండ్ల రామకృష్ణ, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ధరావత్ లాలు, దరావత్ హరిచంద్ర, దొడ్డ వేణు, కాలసాని వెంకటబిక్షం, ఉపేందర్, కాట్రాల రాంబాబు, ఇమ్మడి రామనాథం సురేష్, కాట్రాల రోశయ్య, బాలు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ స్ఫూర్తితో బంజర బిడ్డలు ముందుకెళ్ళాలి

## ఘనంగా సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలు


**కామేపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**
సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో బంజర బిడ్డలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా రవికుమార్ పిలుపునిచ్చారు. కామేపల్లిలో గురువారం జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం బంజారా గిరిజన బిడ్డలు గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా గిరిజన తండాలలో ప్రతి ఒక్క ఇంట్లో సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిని తీసుకొని అన్ని రంగాలలో ముందు ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ఉద్యోగ, ఉపాధ్యాయులు, బంజారా బిడ్డలకు ప్రత్యేక సెలవు ప్రకటించినందున రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు బోడా మంగ్యజీ నాయక్ మాట్లాడుతూ.... గురువారం నుండి సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఈ నెల చివరి వరకు



ముఖ్యమైన పట్టణాల్లో, మండలాల్లో, గ్రామాల్లో, తండాల్లో గిరిజన బిడ్డలు ప్రతిరోజు కార్యక్రమాలు ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన బంజారా నాయకులు భూక్యా నాగేంద్రబాబు, ఆంగోత్ రమేష్, భూక్యా శ్రీనునాయక్, జర్పల రామారావు, అజ్మీరా హరి, విద్యార్థి సంఘాలు , సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు భట్టు రాంజీనాయక్‌కు పార్టీలో సముచిత స్థానం

**కామేపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బట్టు రాంజీనాయక్‌కు పార్టీ సముచిత స్థానం కల్పించి ఏది. రాంజీనాయక్ 1980 నుండి దాదాపు 45సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీలో తనదైన పాత్ర పోషిస్తూ పార్టీ బలోపేతంకై కష్టనష్టాలను సైతం లెక్కచేయకుండా పార్టీ మారకుండా తమ రాజకీయ జీవితంలో అనేక ఆటుపోట్లను సైతం ఎదుర్కొని పార్టీ కోసం జైలు జీవితాన్ని గడిపాడు. రాంజీనాయక్ రాజకీయ ప్రస్థానం దివంగత మాజీ మంత్రి రామ్‌రెడ్డి వెంకటరెడ్డి అడుగుజాడల్లో సాగింది. వారి నాయకత్వంలో గరిడేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ లేని చోట మొట్టమొదట ఇందిరా కాంగ్రెస్ జెండాను చేతబట్టి ఈనాడు ఎంతో మందిని కాంగ్రెస్ వాదులుగా తయారు చేసిన సీనియర్ నాయకుడు రాంజీ నాయక్ అలాంటి సీనియర్ నాయకులను పార్టీ ఆరా తీసి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో లంబాడి ఆదివాసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ రాంజీనాయక్ సేవలను గుర్తిస్తూ అలాంటి సీనియర్ నాయకులను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ ఆదివాసీ టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ కో ఆర్డినేటర్ పదవి బాధ్యతలు అప్పగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా



రాంజీనాయక్ మాట్లాడుతూ.... ఆదివాసీ టీపీసీసీలో సేవ చేసే అవకాశం కల్పించిన చైర్మన్ బెల్లయ్య నాయక్‌కి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బుడావత్ రఘునాయక్‌కి అదే విధంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి భట్టు వెంకన్ననాయక్‌కి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో అప్లికేషన్స్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌పై సెమినార్

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త)**
తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల ఖమ్మంలో అప్లికేషన్ ఆఫ్ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్ అనే అంశంపై గురువారం సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌కు ప్రఖ్యాత జాతీయ యూనివర్సిటీస్ నుంచి మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టుల నుంచి గొప్ప ప్రొఫెసర్స్ పాల్గొని ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ వి.వి.హరగోపాల్ డేటా సైన్స్ అండ్ స్టాటిస్టిక్స్ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జ్ఞానేశ్వర్ రెడ్డి ఆచార్య నాగార్జున యూనివర్శిటీ, డాక్టర్ సంపత్ కుమార్ తెలంగాణ యూనివర్శిటీ, డాక్టర్ అజ్మీరా చందూలాల్ నేషనల్ సంస్కృతి యూనివర్శిటీ తిరుపతి, డాక్టర్ వి.సాంబశివరావు ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్, ఖమ్మం తెలంగాణ సాంఘిక సంక్షేమ ఖమ్మం రీజియన్ రీజనల్ కోఆర్డినేటర్ కె.ప్రత్యూష, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రూప్సీరాణి, సెమినార్ డైరెక్టర్ కల్పన, సెమినార్ కన్వీనర్ డాక్టర్ జె.మంజుల, వైస్ ప్రిన్సిపాల్ జె.శ్రీలక్ష్మి పాల్గొన్నారు. వీరంతా మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ సబ్జెక్టుల మీద అవగాహన కల్పించారు. వందకు పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లు, విద్యార్థులు పాల్గొని అనేక అంశాల మీద పవర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమం నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్, మ్యాథమెటిక్స్ డిపార్టుమెంట్ వారిని అతిధులు అభినందించారు. పాల్గొని ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకోవడం తమ అదృష్టమని విద్యార్థులు తెలిపారు. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# జోగ్గూడెంలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

**కామేపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**



కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా పూజలు, బోగ్ బండారో నిర్వహించారు. గ్రామంలోని బంజర గిరిజనులు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను కలిసికట్టుగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో గ్రామ గిరిజనులు, ఖమ్మం ఏడిఏ అజ్మీర శ్రీనివాసరావు, పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ బి.తారాదేవి, ఏఈవో బి.జగదీష్, గ్రామస్తులు హట్కార్ శంకర్‌నాయక్, జర్పల పుల్‌సింగ్, బి.లక్ష్మణ్ నాయక్, జరపల రాజేష్, జర్పల రవీందర్, బట్టు శంకర్‌నాయక్, జర్పల రామోజీ తదితరులు పాల్గొన్నారు.

# బాలుని కిడ్నాప్‌కు యత్నం

## ఆగంతునికి గ్రామస్తుల దేహశుద్ధి

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త**
బాలుడిని కిడ్నాప్ చేసేందుకు ఓ ఆగంతకుడు యత్నించగా గ్రామస్తులు స్పందించి అతనికి దేహశుద్ధి చేసిన ఘటన ఖమ్మం రూరల్ మండలం గుదిమళ్లలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దోమల వెంకటేష్ కుమారుడు మూడేండ్ల బాలుడు గురువారం రాత్రి 7 గంటల సమయంలో వారి ఇంటి వద్ద అపహరించేందుకు ఒక వ్యక్తి యత్నించాడు. గమనించిన బాలుని తల్లి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల జనం రావడంతో బాబుని వదిలి పారిపోతుండగా గ్రామస్తులు అతనికి దేహశుద్ది చేశారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):**



బంజారాల ఆరాధ్యదైవం, ఆధ్యాత్మికవేత్త, సంఘ సేవకులు, సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని మండల బిజెపి కార్యాలయం నందు బిజెపి పార్టీ అనుబంధ గిరిజనమోర్చా ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుతసంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటంకు పలువురు బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకుడు కోటి హనుమంతరావు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆయన చెప్పారు. హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియ చేసేందుకు జన్మించిన మహనుభావుడని ఆయన కొనియాడారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చరిత్రను భావితరాలకు తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, సూరేపల్లి జ్ఞానరత్నం, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు రమావత్ దేవల, గిరిజనమోర్చా నాయకులు, మాజీ ఎంపిటిసి మెంబర్ ఇస్లావత్ నాగేశ్వరరావు, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు మన్నె రాధాకృష్ణ, బిజెపి నాయకులు బొమ్మ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలు చేయండి

## మంచి పేరు తెచ్చుకోండి...

## నూతనంగా వచ్చిన ఎంపీడీవోలకు కలెక్టర్ సూచన





**ఖమ్మం,ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :**
శాఖాపర లక్ష్యాల సాదనకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ గురువారం తెలిపారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నూతనంగా బదిలీపై జిల్లాకు వచ్చిన ఎంపీడీవోలు కలెక్టర్‌కు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అదికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలతో మంచిపేరు తెచ్చుకోవాలన్నారు. ఈ సందర్బంగా బదిలీలు, పోస్టింగ్‌లు ప్రతి ఉద్యోగికి కొత్త జన్మ లాంటిదని, కొత్త స్టేషన్‌కి వెళ్ళినపృడల్లా, ప్రజా ప్రతినిధులు, ప్రజలు కొత్త వారు ఉంటారని, ఇప్పుడు ఏలా పనిచేస్తున్నారు. ప్రజలకు ఎంత అందుబాటులో ఉంటున్నారు. ఎంత బాధ్యాతయుతంగా ఎంత నిజాయితీతో ఉన్నారన్నది ముఖ్యమని అన్నారు. కొత్త ప్రభుత్వం ప్రజలు కొత్త అంచనాలతో ఉంటారని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ఎంపీడీవోలపై ఎంతో బాధ్యత ఉందన్నారు. గ్రామ పంచాయితీలలో ప్రత్యేక అధికారుల పాలన ఉందని, గ్రామాల్లో ప్రత్యేక అధికారులను మార్గనిర్ధేశం చేస్తూ, ప్రజలకు మంచి పాలన అధించాలన్నారు. అనంతరం ఎంపీడీవోలు చేసే పనులతో గ్రామాల్లో మార్పు వస్తుందన్నారు. ఎన్నికల సమయమని, నిష్పక్షపాతంగా పనిచేయాలన్నారు. లేబర్ టర్నోవర్ పెంచాలన్నారు. వ్యవసాయ పనులు ఉండవు. కాబట్టి అందరూ ఉపాధి హామీ పనులపై అధారపడతారని, ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అన్నారు. అవసరమైతే జాబ్ కార్డులు ప్రింట్ చేయించాలన్నారు. ప్రతి మండలంలో కనీసం 5వేల ఉపాధి హామీ కూలీలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. షెల్ప్ వర్క్‌లు సరాసరి 200లకి తగ్గకుండా చూడాలన్నారు. మంజూరు పనులు వారంలోగా పూర్తికి చర్యలు తీసుకోవాలని, కొత్త పనులకు ప్రతిపాధనలు సమర్పించాలన్నారు. సర్సరీలో త్వరగా మొలకెత్తే మొక్కలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రాజెక్ట్ రాష్ట్రాల్లో భాగంగా గ్రామాల్లోని డొంకల ఆక్రమణలు తొలగించి రహదారి నిర్మాణాలు చేపట్టాలన్నారు. మహాలక్ష్మి పథకం కింద రూ. 500లకు గ్యాస్ సిలిండర్‌లో భాగంగా ధరఖాస్తుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలన్నారు. అధికారులు చిత్తశుద్దితో విధుల నిర్వహణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో స్దానిక సంస్థల అదనపు కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ....జిల్లాలో వేజ్ సీకర్స్ సరాసరి 23ఉన్నట్లు, ప్తతి గ్రామ పంచాయితీకి 50మందికి తగ్గకుండా కూలీల గుర్తింపు చేయాలన్నారు. జిల్లాలో 1058 వ్యక్తిగత మరుగుతొడ్ల నిర్మాణానికి గాను ఇంకనూ 390లకు క్యాప్చరింగ్ చేయాల్సి ఉందని, వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ సమీక్షలో జడ్పీ సీఈవో ఎస్ వినోద్, ఆర్ డీఆర్డీవో సన్యాసయ్య, డీపీవో హరికిషన్, జిల్లా ఫౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, డిప్యూటీ సీఈవో బి నాగలక్ష్మి, డివిజనల్ పంచాయితీ అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి: కలెక్టర్

**కొత్తగూడెం, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:**
మారుమూల గిరిజన గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం ఐడీవోసీ మినీ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, జిల్లా అటవీ అధికారి కిష్టాగౌడ్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ అధికారులతో జిల్లాస్థాయి ఆర్‌వోఎఫ్‌ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో మారుమూల గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు సోలార్ ద్వారా పంపుసెట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. గ్రామంలో మంచినీటి ట్యాంకులు ఏర్పాటు ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో విద్యాచందన, ఆర్‌అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, ఏపీవో జనరల్ డేవీడ్‌రాజు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



## - జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు



**కొత్తగూడెం స్పోర్ట్స్, ఫిబ్రవరి 15 - ప్రభాతవార్త:**
క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. టీఎన్‌జీవో, జిల్లా యువజన క్రీడల శాఖల ఆధ్వర్యంలో నిర్వహిసునతన్న జిల్లాస్థాయి క్రీడా పోటీలు ఖేలో భద్రాద్రి పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గురువారం ప్రకాశం స్టేడియంలో జరిగిన ప్రారంభోతనసవానికి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయని, ఉద్యోగులు నిత్యం విధుల్లో ఎదుర్కొంటున్న పని ఒత్తిడిని అధిగమించడానికి ఈ క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. క్రీడా పోటీల్లో ప్రతీ ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని అన్నారు. టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అమరనేని రామారావు మాట్లాడుతూ... తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం, జిల్లా యువజన క్రీడల శాఖాధికారి సంయుక్తంగా ఖేలో భద్రాద్రి పేరిట క్రీడా పోటీలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నామని అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, నాల్గవ తరగతి సిబ్బందికి గురువారం నుంచి ఈ నెల 17వ తేదీ వరకు వైభవంగా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొత్తం 295 టీములుగా ఉద్యోగులు క్రీడా పోటీల్లో పాల్గొంటున్నట్లు స్పష్టం చేశారు. ఈ క్రీడా పోటీల్లో అన్ని స్థాయిల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు పాల్గొంటూ క్రీడా స్ఫూర్తిని చాటుతున్నారని వెల్లడించారు. అనంతరం ఎస్పీ రోహిత్‌రాజు టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. జిల్లా అదనపుకలెక్టర్ రాంబాబు, జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం, టీఎన్‌జీవో కార్యదర్శి కంచర్ల సాయి భార్గవ చైతన్య, జిల్లా అసోసియేట్ అద్యక్షుడు రామనర్సయ్య, వీరబాబు, సోమయ్య, ప్రకాష్, షేక్ జానిమియా, రమేష్, విజయలక్ష్మి, ఉషారాణి, కల్యాణి, అన్ని తాలూకాల అధ్యక్ష, కార్యదర్శులు, శాఖాపరమైన ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వైరా టౌన్
మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :
మణుగూరు టౌన్
మణుగూరు రూరల్
సుజాతనగర్
టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364